ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 27, జనవరి 2025 | 16 పేజీలు






# ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



2వ పేజీలో...

**రూ.21 కోట్ల 31 లక్షల సబ్సిడితో 7 లక్షల 53 వేల గ్యాస్ సిలిండర్‌లు సరఫరా**

**ప్రతి నెలా రూ.10 కోట్ల ఖర్చుతో 2 లక్షల 57 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా**

**ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తికి చర్యలు**

**రూ.690 కోట్లతో మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు**

**మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు**

**గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్**


ఖమ్మం, జనవరి 26, ప్రభాత వార్త : జిల్లా ప్రజల సంక్షేమం, అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో

- ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి
- నేటి నుంచి నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం
- రాజీవ్ ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు మెరుగైన వైద్యం
- 273 మంది రైతు కుటుంబాలకు రూ.13 కోట్ల 60 లక్షల ఆర్థిక సహాయం
- వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు నిరంతర విద్యుత్
- 860 పాఠశాలల్లో రూ.25.38 కోట్లతో మౌలిక సదుపాయాలు
- కొత్తగూడెం ప్రగతి మైదానంలో గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం జనవరి 26 - ప్రభాతవార్త:

16వ పేజీలో...





2వ పేజీలో...

# పామాయిల్ రైతుకి.. చీకటి దెబ్బ

## 68 టన్నుల సిపిఓ రికవరీ దాచేశారు

## దీని విలువ రూ.65 లక్షల పైమాటే

**ఆయిలియర్ క్లోజింగ్‌కు లేని సరుకు డిసెంబర్‌లో ప్రత్యక్షం**

**డ్రమ్ములు శుభ్రం చేస్తే బయటికి వచ్చిందన్న మేనేజర్**

**అశ్వారావుపేట ఫ్యాక్టరీలో పాత కథలు పునరావృతమా**

**గతంలోనూ ఇలానే డ్రెయిన్‌లో వదిలేశారు**

**ఫెడరేషన్ స్ఫూర్తికే ఇది కత్తిపోటు కాదా**

**సమూల ప్రక్షాళణదిశగా వ్యవసాయమంత్రిత్వశాఖ దృష్టి సారించిన తుమ్మల**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

పబ్లిక్‌రంగ సంస్థకు చెందిన అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం., ఫెడరేషన్ స్ఫూర్తికే నిలువునా నిప్పు పెట్టే పనిచేసినట్లు ఓ పక్కా సమాచారం బయటికొచ్చింది. అక్టోబర్-2024 నాటితో ముగిసిన 2023-2024 "ఆయిలియర్ రికవరీలో" 68టన్నులకు పైగా క్రూడ్‌పామాయిల్ ప్రొడక్షన్ని



8వ పేజీలో...

# రైతు సంక్షేమానికి రూ.40 వేల కోట్ల ఖర్చు

**ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

ఖమ్మం బ్యూరో జనవరి 26, ప్రభాతవార్త

రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం మల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే

# ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్దిదారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమలవుతుందని, ఎవరూ ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. గత సెప్టెంబర్ నెల మొదటి వారంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ వరదలు వచ్చాయని, ఆ క్లిష్టమైన పరిస్థితులలో వరద సహాయక చర్యలను సమర్థవంతంగా, చిత్తశుద్ధితో నిర్వహించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునఃరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలకు, సహకరించిన జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

గత సంవత్సరం వచ్చిన భారీ వరదల వల్ల జరిగిన నష్టం పునరావృతం కాకుండా మున్నేరు నదికి ఇరువైపులా 8.5 కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ ను దాదాపు 690 కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరుగుతున్నదని, పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 31 వేల 723 మంది రైతులకు 908 కోట్ల 76 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసినట్లు, 42 వేల 461 మంది రైతుల నుంచి 24 లక్షల 41 వేల క్వింటాళ్లకు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 122 కోట్ల 5 లక్షల రూపాయలు బోనస్ అందించడం జరిగిందని అన్నారు.

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం క్రింద జిల్లాలో ప్రతి రోజు సుమారు 69 వేలకు పైగా మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 21 కోట్ల 31 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 7 లక్షల 53 వేల 723 సిలిండర్లను 500 రూపాయ లకే సరఫరా చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ప్రతి నెలా దాదాపు 10 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం భరించి 2 లక్షల 57 వేల 995 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్యశ్రీ క్రింద 22 వేల 856 మందికి 51 కోట్ల 25 లక్షల 24 వేల 645 రూపాయల మేరకు వైద్య సేవలు అందించామని అన్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలేరు లింక్ కాలువ ద్వారా పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్ట్, చిన్న నీటి వనరులలో సాగునీరు అందించే ప్యాకేజీ 15 పను లు పూర్తి కాగా ప్యాకేజీ 14, 16 పనులు పురోగతిలో ఉన్నా యని , సత్తుపల్లికి సాగునీరు అందించే సత్తుపల్లి ట్రంక్ పనులు ( ప్యాకేజీ 9 10) వేగంగా జరుగుతున్నా యని అన్నారు.

రఘునాథపాలెం మండలంలో 66 కోట్లతో చేపట్టిన మంచు కొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ఉగాది నాటికి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.

మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 20 స్త్రీ టీ స్టాల్స్, 4 మిల్క్ పార్లర్, 56 పాడి పశువుల యూనిట్ లు, 1260 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 9177 మైక్రో ఎంటర్ ప్రైజెస్, ఒక అమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేశామని, మధిర లో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీ ప్రారంభించడం జరిగిందని అన్నారు.

జిల్లాలోని 592 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేశామని, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రారంభించామని, జిల్లాలోని 34 పాఠశాలల్లో వుయి కెన్ లెర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందిస్తున్నామని, 51 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటు చేశామని, మరో 50 పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామని, డీఎస్సీ విజయ వంతంగా నిర్వహించి జిల్లాలో 520 టీచర్లను నూతనంగా నియమించడం జరిగిందని, కూసుమంచి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసుకున్నా మని, మధిర జూనియర్ కళాశాలలో 4 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం, సిరిపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు.

ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు గతంలో ఎన్నడూ లేని విధంగా గణనీయంగా 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో పాటు కామన్ డైట్ మెనూ ప్రారంభించామని అన్నారు.

ధరణి పోర్టల్ లో అన్ని మాడ్యుల్స్ లలో పెండింగ్ ఉన్న 70 వేల 60 దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. సహజ సిద్ధ అందాలతో ఉన్న ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందితే టూరిస్టులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయనే లక్ష్యంతో ఖమ్మం ఖిల్లాకు 29 కోట్లతో రోప్ వే, 16 కోట్ల 75 లక్షలతో పాలేరు లేక్ పార్క్ వద్ద సుందరీకరణ, 2 స్పీడ్ బోటింగ్, ఎకో రిసార్ట్ కాటేజీలు, రెస్టారెంట్, తదితర అభివృద్ధి పనులను, 5 కోట్ల 82 లక్షలతో నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధి, 10 కోట్లతో మధిర పెద్ద చెరువు, 10 కోట్లతో జమలాపురం ట్యాంక్, 9 కోట్ల రూపాయలతో మామునూరు పేట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తూ లైటింగ్, బోటింగ్, పిల్లల ప్లే ఏరియా వంటి వసతులు కల్పి స్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. యువత పరిశ్రమలు పెట్టేందుకు అన్ని విధాల సహకరిస్తూ, అభివృద్ధికి తోడ్పాటు అందించి, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రుణాలు, వసతులు కల్పిస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధికి నిర్మాణాత్మకమైన రీతిలో సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. రైతు, డాక్టర్, పోలీసు, సైనిక సేవలను చక్కగా ఆవిష్కరిస్తూ కృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ బాల, బాలికలు చేసిన సాంస్కృతిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నది. స్వాతంత్ర్య సమరయోధులను గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కలెక్టర్, సీపీతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, ఫారెస్ట్ బీట్ అధికారులకు ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులను అందజేశారు. అనంతరం జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోజనుల సంక్షేమం, విద్య, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్., అటవీ శాఖ, నగరపాలక సంస్థ మెప్మా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల స్టాల్ లను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపిపు నరేష్ కుమార్, ప్రసాద్ రావు, ట్రైనీ ఎస్పీ , డి.ఆర్.ఓ. ఎం. రాజేశ్వరి, ఏసిపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతుకి చీకటి దెబ్బ

(మొదటి పేజీ తరువాయి..)

చూపించకుండా దాచేసుకుని, ఫెడరేషన్ కి లాభమొచ్చేలా ఎత్తువేసి చిత్తయినట్లు సమాచారం. ఈవ్యవహారం అవినీతికి సంబంధించింది కాదు. ఇందులో ఏ ఒక్క వ్యక్తో లాభపడలేదు. రికవరీలు చూపకుండా చీకట్లో కప్పెట్టి, అంతా సర్దుమణిగాక దాన్ని తమకు అనుకూలంగా మలచుకుని ఉత్పత్తిదారుని ఆదాయానికి ఎసరు తెచ్చినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఇందుకు సంబంధించిన ఆసక్తికర అంశాలిలా ఉన్నాయి.

**అక్టోబర్ లో లేని సరుకు డిసెంబర్ లో ఎలా వచ్చింది**

అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం ప్రభాతవార్తకు అందిన అశ్వారావుపేట ఫ్యాక్టరీ జమాఖర్చుల వివరాలిలా ఉన్నాయి. అక్టోబర్-2024 నెల్లో సిపిఓ ఓపెనింగ్ బ్యాలెన్స్: 567.40 టన్నులు. ఈనెల్లో ఎఫ్ఎఫ్బి ప్రాసెస్ ద్వారా జమ అయినది 977.980 టన్నులు. వ్యాపారులకు అమ్మింది 1191.880 టన్నులు. పోతే ఈనెల చివరినాటి బ్యాలెన్స్ 343.5టన్నులు. అప్పారావుపేట నుంచి వచ్చి కలిసిన స్టాక్ 62.45టన్నులు. మొత్తం కలిపితే 405.950 టన్నుల వద్ద అక్టోబర్ మాసపు బ్యాలెన్స్ క్లోజయి, ఇదే మరుసటి నెల నవంబర్-2024 ఓపెనింగ్ బ్యాలెన్స్ అయింది. ఈనెల్లో యూనిట్ షట్ డౌన్ వల్ల ప్రాసెస్ లేదు. సిపిఓ ఉత్పత్తి లేదు. 384.670 టన్నులు విక్రయించారు. 405.950 టన్నుల్లోనుంచి ఇది తీసేస్తే ఇక మిగిలింది 21.280 టన్నులు. ఈ ఫిగరే డిసెంబర్ నాటి ఓపెనింగ్ బ్యాలెన్స్. కానీ ఈ నెలలో ఈ 21.280 టన్నుల కాకుండా అదనంగా మరో 68.250 టన్నుల క్రూడ్ పామాయిల్ ని అశ్వారావుపేట ఫ్యాక్టరీ రికార్డుల్లోకి తెచ్చుకున్నారు. నవంబర్ లో అసలు క్రషింగే లేనప్పుడు, ఈనెల చివరికి కేవలం 21 టన్నుల చిల్లరే వీళ్లవద్ద ఉన్నదని అధికారికంగా రికార్డు చేసినప్పుడు, మరి ఒకేసారి ఇంత పెద్దమొత్తపు స్టాక్ ఎలా వచ్చిపడింది. కొంపదీసి ఏదైనా మంత్రదండం గానీ లేదుకదా ?

**డ్రమ్ములు శుభ్రం చేస్తే వచ్చింది : మేనేజర్ నాగబాబు**

అశ్వారావుపేట యూనిట్ ఇంచార్జి నాగబాబు వద్ద ప్రభాతవార్త ఈ విషయాన్నిప్రస్తావించగా.,ఆయన ఏమంటారంటే "ఈక్విలేషన్ పిట్, క్లారిఫైర్, క్రూడాయిల్ ట్యాంక్" ఈ ముడింటినీ శుభ్రం చేయగా, అక్టోబర్ క్లోజింగ్ తర్వాత ఏకంగా 68టన్నులకు పైగా క్రూడ్ పామాయిల్ సమకూరిందన్నారు. ఇదే చాలా విచిత్రంగా ఉన్నది. ఈక్విలేటర్ పిట్ అంటే పామాయిల్ గెలలతో పాటు వచ్చే ఇసుక, మట్టి వగైరా చెత్త అంతా ఇందులోకే చేరుతుంది తప్ప, ఈ భాగం నుంచి క్రూడాయిల్ వచ్చిందంటే నిజంగా ఆశ్చర్యకరమే. దీనిపేరే "పిట్" కదా. అంటే వ్యర్థాలు చేరుకునేది అని దాని అర్థం కదా. ఇక రెండవది., క్లారిఫైర్. ఇందులో మొత్తం పట్టే ఫుల్ ట్యాంక్ సిపిఓ సామర్థ్యమే 90 టన్నులని తెలుస్తున్నది. మరి అంత పెద్దమొత్తంలో దీన్లో దాగున్న అడుగుబొడుగూ శుభ్రంచేశామనడానికి హేతుబద్ధత కనిపించడంలేదు. అలానే క్రూడాయిల్ ట్యాంకు పూర్తి నిల్వసామర్థ్యం కూడా 25టన్నులేనట. మరి ఇక్కడా అన్వేషణ-శుభ్రాలు చేయడాలు-వెలికితీయడాలు-చెప్పుకోడానికిక్కూడా బాగోదని ఈ రంగంలో అనుభవమున్న మాజీ నిపుణులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక్కడ ఇంకోటి. మేనేజర్ తాజా స్టేట్ మెంట్ ని గమనిస్తే అడ్డగోలుగా 68టన్నులకు పైగా సిపిఓ ఆకాశాన్నుంచి ఊడిపడ్డది నిజమని తేలుతున్నది.

**సరుకుని ఎందుకిలా దాచి ఉంటారు ?**

కేవలం పై అధికారుల నోటిమాటతో మాత్రమే అశ్వారావుపేట నిర్వాహకులు అనవసరంగా ఇలా చేతులు కాల్చుకున్నట్లు అవగతమవుతున్నది. కేవలం రికవరీ కి కన్నం వేయడానికి మాత్రమే 68టన్నులకు పైగా క్రూడ్ పామాయిల్ ని 2023-2024 ఆయిలియర్ కి కలపకుండా దాచేసినట్లు తెలుస్తున్నది. దీనివల్ల 0.15 పర్సంటేజీ దాకా పామాయిల్ రైతులకు ఆదాయం పోయినట్లు స్పష్టమవుతున్నది. ఇది పెద్ద ఎమౌంట్ కాకపోవచ్చు. కానీ ఎంతైనా ధరలస్థిరీకరణ ఫార్ములాని ఫెడరేషన్ ఉల్లంఘించినట్లే కదా. సహకార రంగంలో రైతుకి మేలుచేయడానికి కోఆపరేటివ్ ఏక్ట్ కింద రిజిస్టరైన సమాఖ్యే నేరుగా ఇలా చీకటిదెబ్బలు కొడుతుంటే ఇక ప్రైవేటు రంగానికి దీనికీ తేడా ఏముంటుంది.

**ఈసంవత్సరపు రికవరీలో కలుపుతామంటూ లీకులు**

తీరా ఇప్పుడు గుట్టురట్టయ్యాక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. "ఈ ఏడాదిలో కలిపేస్తాం కదా" అంటూ ఆర్భాటరాగాలాలపిస్తున్నారట. ఇది అంత తేలిక కాదు. ఏకంగా 68టన్నులకు పైగా క్రూడ్ పామాయిల్ ని ఒకేసారి ఒకేనెల్లో కలపడం ఎలా సాధ్యం. ఎంత ఎఫ్ఎఫ్బి ఆడుతున్నారో తదనుగుణ రికవరీయే వస్తుంది కదా. ఏకదమ్ అదృశ్య ప్రొడక్షన్ చూపేయడానికి వీలేదిక్కదు. నెల నెలా కొంచెం కొంచెం కలుపుతూ పోతూ వీళ్ల తప్పుని ఎప్పుడో ఆగష్టుకో సెప్టెంబర్ కో ప్రక్షాళన చేసుకోవాలి. ఐనా పామాయిల్ రైతుకి అంత ఖర్మ ఏం పట్టింది. ఇప్పుడైతే దెబ్బకొట్టారా లేదా. మిమ్మల్ని ఉద్యోగం చేయమని పెట్టుకున్నది ఇందుకా. ఇదేమీ ఎవరి వ్యక్తి గత ఆస్తికాదనే విషయాన్ని మరోమారు చెప్పాల్సి వస్తున్నది. విషయం బయటపడింది కాబట్టి ఇలా కలుపుతామంటున్నారు. అదే గుట్టుగా ఉంటే గుటకాయస్వాహానే కదా.

**ఇలాంటి పనికి ఆదేశించింది ఎవరు ?**

ఇంతటి తెగింపుకి శ్రీకారం ఎక్కడ పుట్టిందనేది ఇప్పుడు పరిశోధన మొదలయింది. స్టాక్ దాచమని లిఖిత పూర్వక ఆదేశాలు లేవని తెలుస్తున్నది. ఇదే విషయాన్ని ఓ ప్రముఖ రైతుసంఘ నాయకుని దృష్టికి కూడా ప్రభాతవార్త తీసుకువెళ్లిన క్రమంలో.,వ్యవహారం రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు టేబుల్ మీదికి చేరింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఇక ఉపేక్షించే పరిస్థితి కనిపించడంలేదు. పామాయిల్ రైతు శ్రమతో జీతాలు తీసుకుంటూ ఆ రైతు కుటుంబాలకే ఇలా వెన్నుపోటు పొడవాలని చూసిన వారిపైనా, అసలీ వ్యవస్థన్నీ ప్రక్షాళన చేసేందుకు ఉన్నతస్థాయిలో (వ్యవసాయ మంత్రిత్వశాఖలో) కసరత్తు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. చూద్దాం ఏం జరుగుతుందో 2012-2014 సంవత్సరాల కాలంలో ఈఫ్యాక్టరీలో ఇలాంటివే ఎన్నో జరిగాయి. ఒకసారైతే రికవరీలను చంపి పూడ్చిపెట్టేందుకు ఏకంగా సిపిఓ ని డ్రెయిన్ లోకే వదిలేసి పట్టుబడ్డారు. అలానే క్రిమినల్ కేసులు అరెస్టులూ ఎక్విటల్స్..లాటి మధుర స్మృతులు ఈ యూనిట్ లో ఎన్నెన్నో.

# డిప్యూటీ సీఎంను కలిసిన జర్నలిస్టు సంఘాల నాయకులు



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందించిన నేతలు

**ఇండ్ల స్థలాలు ఇప్పించాలని విజ్ఞప్తి**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

ఖమ్మం జర్నలిస్టు సంఘాల నాయకులు టి యు డబ్ల్యు జే ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ, టి యు డబ్ల్యు జే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఇతర జర్నలిస్టు సంఘాల నాయకులు స్తంభాద్రి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు తదితర నాయకులు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్కను కలిసి తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్కతో రామ్ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టుల కోసం ఇరవై ఒక్క ఎకరాలు స్థలం కేటాయిస్తూ జీవో ఇచ్చిందని ఆ తర్వాత కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ స్థలాలను జర్నలిస్టులకు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వడం లేదని వివరించారు. అదేవిధంగా ఆకుతోట ఆదినారాయణ విక్రమార్కకు ఇళ్ల స్థలాల పరిస్థితిపై వివరించారు. హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి టీ న్యూస్ సాంబశివరావు విక్రమార్కకు ఇండ్ల స్థలాలు స్టేటస్ ప్రస్తుతం ఏ పరిస్థితుల్లో ఉంది ఇచ్చేందుకు ఏ రకమైన అడ్డంకులు ఉన్నాయి అనే విషయాలు వివరించారు. ఎటువంటి అడ్డంకులు సుప్రీంకోర్టు తీర్పుతో దీనికి సంబంధం లేదని చెప్పి మీరు డబ్బులు కట్టుకునేందుకు అవకాశం ఇస్తామని ఒక డేట్ కూడా చెప్పి ఆ డేట్ కు వెళ్ళినప్పుడు ఏదో సాకు చూపి ఆపేసారని ఆయన విక్రమార్కకు వివరించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు నలజాల వెంకటరావు ఇళ్లస్థలాల అంశంపై డిప్యూటీ సీఎంకు వివరించారు. అని వివరాలు అడిగి తెలుసుకున్న బట్టి విక్రమార్క ఈ అంశంపై తాను పూర్తి వివరాలు తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని సోమవారం జర్నలిస్టు సంఘాల నేతలకు హౌసింగ్ సొసైటీ సభ్యులకు హామీ ఇచ్చారు. జర్నలిస్టు సంఘాల నేతలు ఆ తరువాత సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలుసుకొని తమ ఇండ్ల స్థలాలు ఆగిన విషయాన్ని సమస్యను వివరించి ,పరిష్కారం చేయాలంటూ కోరారు. ఈ సందర్భంగా నాయకులంతా కలిసి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు , టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సంఘం జిల్లా నాయకులు మామిడాల భూపాల్ రావు, మైస పాపారావు, మొహిద్దీన్, చెరుకుపల్లి శ్రీనివాసరావు, నామ పురుషోత్తం, ఆలస్యం అప్పారావు, జనతా శివ, జనార్ధనా చారి, తాళ్లూరి మురళీకృష్ణ, సాక్షి మహేందర్ , కళ్యాణ్, ఏలూరు వేణుగోపాల్, మేడి రమేష్, సూర్య సత్యనారాయణ, వీరితోపాటు టీయూడబ్ల్యూజే ( టీజేఎఫ్ )కార్యదర్శి చిర్ర రవి, చక్రవర్తి, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, జి రమేష్ బాబు, ప్రశాంత్ రెడ్డి రాంబాబు, జానీ, రజనీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నాలుగు పథకాలు మంజూరు పత్రాలు అందజేత

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఖానాపురం గ్రామానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అర్హులైన లబ్ధిదారులకు నాలుగు పథకాలను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ఖానాపురం వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు



చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రతి మనిషికి 6 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలకు అర్హులను మాత్రమే గుర్తించాలని అనర్హులను ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులుగా గుర్తించవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ నాలుగు పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క పేదవాడు ఆత్మగౌరవంతో బతికేటట్టు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, బుల్లెట్ బాబు, కళ్యాణ రాంబాబు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త

భారత గణతంత్ర దినోత్సవ 76వ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, వివిధ పార్టీ కార్యాలయాల్లో, ఆదివారం మువ్వన్నెల జెండాలను ఎగరవేసి జాతిపిత మహాత్మా గాంధీ బిఆర్ అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ తదితర మహనీయుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పలు వేషధారణలతో ఈ సందర్భంగా సాంస్క ృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కుసం పూడి మహేష్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు యోగేశ్వరరావు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు కల్లూరు ఏసీపీ కార్యాలయంలో ఏసిపి అనిశెట్టి రఘు పోలీస్ స్టేషన్లో సీఐటీ కిరణ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డి ఈ వెంకటేశ్వరరావు నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి విద్యుత్ శాఖ కార్యాలయంలో డి ఈ రాములు సాంఘిక సంక్షేమ కార్యాలయంలో ఏ ఎస్ డబ్ల్యు లక్ష్మీనారాయణ అటవీ అభివృద్ధి కార్యాలయంలో డిఎం గణేష్ ఫారెస్ట్ కార్యాలయంలో రేంజర్ స్నేహలత లు మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. సింగరేణిలో..ఓపెన్ కాస్ట్ లో ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్ కిష్టారం ఓసి లో మేనేజర్ బుడగం రామకృష్ణ లు మువ్వన్నెల జండాలను ఎగరవేశారు. జేవిఆర్ఓసి లో ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ రామారావు ఏఐటిసి ఫిట్ సెక్రటరీ నరసింహారావు లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ప్రైవేటు సంస్థలలో... భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్ బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ విశ్వశాంతి విద్యాలయంలో ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు పలు ప్రైవేటు పాఠశాలలో అయయజమాన్యాలు మువ్వన్నెల జెండాలను ఎగరవేయడం జరిగింది.

## ప్రముఖకాంట్రాక్టర్ సుబ్బారావు మృతి

సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త

సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పోకూరి సుబ్బారావు( 70) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాదులో గుండెపోటుతో మృతిచెందారు. సత్తుపల్లి దమ్మపేట మండలాలు తోపాటు పలు ప్రాంతాల్లో ప్రభుత్వ శాఖలకు చెందిన పనులు కాంట్రాక్టు చేస్తూ అధికారులు పలువర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధం గా ఉంటున్న సుబ్బారావు అకాల మృతి వార్త తెలిసినవారంతా జీర్ణించుకోల ేకపోతున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు సంతానం.



ఈయన మృతి వార్త తెలుసుకున్న సత్తుపల్లి మండల, పట్టణ, అధ్యక్షులువందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు లతోపాటు దమ్ము పేటకు చెందిన మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాజీ ఉప సర్పంచ్ కక్కిరాల రమేష్ ఆర్యవైశ్య ప్రముఖులు కక్కిరాల వెంకటేశ్వరరావు (ఆబ్బుసు ) పలువురు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు సత్తుపల్లిలోని వారి స్వగృహానికి వెళ్లి పార్థివా దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సుబ్బారావు అంత్యక్రియలు సోమవారం సత్తుపల్లిలోని హిందూ స్మశాన వాటికలో నిర్వహించడానికి కుటుంబీకులు ఏర్పాటు చేశారు.

## ఇందిరమ్మ రాజ్యం ప్రజల కోసమే: భట్టి



కొణిజర్ల జనవరి 26 ప్రభాత వార్త :

భారత రాజ్యాంగం పవిత్రమైనది, ఇందిరమ్మ రాజ్యం ప్రజల కోసమే, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం నిరంతర ప్రక్రియ కొనసాగిస్తుందని,రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సమానత్వాన్ని సాధించి తీరుతామని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఉద్ఘాటించి పవిత్ర గణతంత్ర దినోత్సవం రోజున నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. జనవరి 26 ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వం గొప్ప సదుద్దేశంతో ప్రజా పాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలను అమలుకు శ్రీకారం చుట్టి గత నాలుగు రోజులుగా గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి అమలు చేయుటలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం నుండి ఒక ఉత్తమ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగానే ఖమ్మం,జిల్లా కొణిజర్ల మండలం పరిధిలో గల చిన్నగోపతి గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ ఆ గ్రామంలో ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించుటకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ముఖ్య అతిధిగా హాజరై వారి చేతులు మీదుగా లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పవిత్రమైనదని, అట్టి రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజుగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం చాలా గొప్ప సంతోషకరమైన విషయమని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలందరికీ సంక్షేమ పదాలు పథకాలు అందించి సమానత్వాన్ని సాధించేందుకే ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం గొప్ప దృడ సదుద్దేశంతో ముందడుగు వేసి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని, ఇట్టి పథకాల అమలు కొద్ది రోజులకే పరిమితం కాదని, నిరంతర ప్రక్రియలు కొనసాగుతాయని చెప్పి, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల కాలంలో పేదల గురించి ఎన్నడూ ఆలోచన చేయలేదని,వారిలా మాటల ప్రభుత్వం కాదని దుయ్యబట్టి , కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం చేతుల ప్రభుత్వమని చెప్పి, కొన్ని పార్టీలు ప్రజల మధ్య లేని పోని అపోహాలు సృష్టించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుకున్న చేయాలని కుట్రలు చేస్తున్నాయని, మరోపక్క రాజ్యాంగాన్నే



మార్చాలని పెద్ద కుట్ర పన్నుతున్నారని విమర్శించి, భారత పౌరులమైన మనందరం అటువంటి కుట్రలను తిప్పి కొట్టాలని సూచించారు, భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా డబ్బులు మంగళవారం కల్లా రైతుల అకౌంట్స్ లలో జమ అవుతాయని రైతు సంతోషంగా ఉంటేనే దేశం,రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేసి, సంక్షేమ పథకాల అమలుతోనే పేదవాడి కల్లల్లో ఆనందం నిండుతుందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆయా శాఖాధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యార్థి ఆచూకీ లభ్యం

మధిర జనవరి 26 ప్రభాతవార్త .



.వారం రోజుల క్రితం మండల పరిధిలోని కృష్ణాపురం రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నుండి వెళ్లిపోయిన విద్యార్థి చల్ల మహేశ్వరరావు ఆచూకీ లభించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విద్యార్థి వైజాగ్ లోని బీచ్ లో..కనిపించి అనుమానాస్పద స్థితిలో తిరుగుతుండడం ను గమనించిన స్థానిక ఆటో డ్రైవర్ ఒకరు విద్యార్థిని చేరదీసి అతని నుండి తల్లిదండ్రుల వివరాలను సేకరించి ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిసింది. విద్యార్థి కోసం గడిచిన వారం రోజులుగా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పోలీసులు వెతుకుతున్న సంగతి తెలిసిందే. ఆదివారం అందిన సమాచారంతో స్థానిక రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి వైజాగ్ లోని పోలీసులకు సమాచారం అందించి ఆటో డ్రైవర్ ద్వారా విద్యార్థిని సురక్షితంగా ఉంచినట్లు తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థిని తీసుకొచ్చేందుకు బయలుదేరి వెళుతున్నట్లు తెలిసింది.వైజాగ్ ఆర్కే బీచ్ లో అనుమానాస్పదగా కనిపించిన విద్యార్థి...ఆటో డ్రైవర్ అక్కున చేర్చుకొని తల్లిదండ్రులకు సమాచారం

## మధిర సిఐ కి ఉత్తమ అవార్డు

మధిర జనవరి 26 ప్రభాతవార్త



మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు టు ఉత్తమ అధికారిగా పురస్కారాన్ని ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ పోలీస్ కమిషనర్ సునీల్ ద చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు సీఐకి ప్రశంస పత్రాన్ని అందజేశారు. వైరా సబ్ డివిజన్ పరిధిలో మధిర సీఐ కి ఉత్తమ సేవా అవార్డు లభించడం పట్ల మధిర సర్కిల్ పరిధిలోని పోలీసు యంత్రాంగం అధికారులు ఆయనను అభినందించారు.

## మధిరలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

మధిర జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవ వేడుకలను మధిర మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యా సంస్థలు ప్రైవేట్ విద్యా సంస్థలు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో కార్యాలయ బాధ్యుడు కృష్ణ సాగరపు రాజేష్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐడి మధు, పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్వోలు సంధ్య లక్ష్మీ భార్గవి, ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెంట్ డా.అనిల్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి షేక్ మీరా ఖాసీం సాహెబ్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి కార్తీక్ రెడ్డి పతాక ఆవిష్కరణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మల్లాది హనుమంతరావు, భరత్ విద్యా సంస్థల్లో అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి శ్రీనిధి విద్యాసంస్థల్లో అనిల్ కుమార్ నెహ్రూ, బట్ట అంజన్ బాబు పతాకావిష్కరణలు చేశారు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలు కళాశాలలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో స్థానిక అధికారులు యాజమాన్యం ఆవిష్కరణ నిర్వహించారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయం

కామేపల్లి, జనవరి 26 ప్రభాత వార్త :



ఎ వ మ్మా ర్పీ ఎ స్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రధానం చేయడం పట్ల కామేపల్లి జాస్తిపల్లి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ కు చెందిన నాయకులు,కార్యకర్తలు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.సంతోషం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి, పఠాకులు పేల్చారు.




## దుమ్ముగూడెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, పీహెచ్‌సీలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో దుమ్ముగూడెం ఎస్సై బీ.అశోక్‌బాబు, ఎంఈవో కార్యాలయం కార్యాలయం వద్ద ఎంఈవో సున్నం సమ్మయ్య, దుమ్ముగూడెం పీహెచ్‌సీలో డా.పుల్లారెడ్డి, పర్ణశాల పీహెచ్‌సీలో డా.స్వప్నికారెడ్డి, నర్సాపురం పీహెచ్‌సీలో డా.సుభాష్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను నాయకులు ఎగురవేశారు. రథయాత్రలో మండల కమిటీ కో.ఆర్డినేటర్‌లు గద్దల సతీష్, జిలకర చంటి, రాజసింహ, రాంతరణ్, ఏకలవ్య స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణతంత్రం దినోత్సవం సందర్భంగా పలువురికి ప్రశంసాపత్రాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలానికి చెందిన పలు వురు అధికారులు, ఉద్యోగులు, ఉన్నతాధికారుల చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అలాగే నీటిపారుదల శాఖకు చెందిన ఏఈ రాజుసుహాస్‌కు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే భద్రాచలం ఐటిడిఏ పీవో చేతులమీదుగా దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, నర్సాపురం పీహెచ్‌సీలో రెండవ ఏఎన్‌ఎంగా పనిచేస్తున్న నర్సమ్మ, గ్రేట్ 2 ఫార్మాసిస్టు కృపారాణి, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. దీంతో పలువురు సహోద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రశంసాపత్రాన్ని అందుకున్న అధికారులను, ఉద్యోగస్తులను అబినందించారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాల్ రావు అధ్యక్షతన జిల్లా కో కన్వీనర్ ఎడెల్లి గణపతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకో. కన్వీనర్ ఎ డెల్లి గణపతి, మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు మాట్లాడుతూ.. జాతీయ నాయకుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఎందరో జాతీయ నాయకులు కష్టపడి మన దేశానికి స్వాతంత్రాన్ని సిద్ధించారన్నారు.అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషిచేసి రాజ్యాంగాన్ని రచించారన్నారు. వీరందరి కృషి ఫలితంగా నేడు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ వీరి స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య తోట మల్ల వరప్రసాద్, ఇల్లంగి ఆశీర్వాదం, తోటముల కృష్ణారావు, కొంగూరి సత్యనారాయణ, బోళ్ల వినోద్, కొంగురు ప్రదీప్, తోటమల్ల రవి, వందే కృష్ణ, తోకల రమేష్ , ప్రెస్ క్లబ్ సభ్యులు వేణుగోపాలచారి, పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మూడు రంగుల జెండా పట్టణమంతా రెపరెపలాడింది. పట్టణంలోని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ ఆవరణంలో న్యాయమూర్తి శంకర్‌నాయక్ శివనాయక్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ విక్రాంత్‌సింగ్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసులు వారికి గౌరవ వందనాన్ని సమర్పించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కే.దామోదర్‌రావు, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కేంద్ర కార్యాలయం నందు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, తహసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాసరావు, సబ్‌జైలు నందు జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్, పంచాయతీ కార్యాలయం నందు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ శ్రీనివాస్, ఆర్టీసీ డిపో నందు డిపో మేనేజర్ తిరుపతి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో తోటమళ్ళ రమ, పలు కార్యాలయాలలో సంబంధిత అధికారులు, పలు ప్రభుత్వ,



ప్రైవేటు పాఠశాల, కళాశాలల్లో సంబంధిత ప్రిన్సిపల్‌లు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంజా ధర్మ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్ రవ్వ భద్రమ్మ, టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో సెక్రటరి గగ్గూరి బాలకృష్ణ, ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, తదితర పార్టీలు, యూనియన్‌ల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వెల్లడించారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. ఎందరో త్యాగధనుల పోరాట పటిమను వెల్లడించారు. వారి అడుగు జాడలో నడిచి దేశాన్ని అభివృద్ధిలో నడిపించాలని కోరారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

### -లబ్ధిదారులకు పత్రాలు అందించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు తదితర పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దకమలాపురం గ్రామంలో ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలకు రైతు భరోసా కింద 432 మంది, ఇందిరమ్మ ఇండ్లకు 228, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 41, రేషన్‌కార్డులు 44 మందికి ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీవో రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో సుకన్య, ఆర్‌ఐలు కల్లూరి వెంకటేశ్వర్లు, నర్సింహారావు, ఏవో నవీన్‌కుమార్,



పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### -గ్రామసభ వద్ద హెల్త్‌క్యాంపు

పెద్ద కమలాపురం గ్రామపంచాయతీలో ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆర్లగూడెం సబ్‌సెంటర్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది కే.నర్సమ్మ, గంగమ్మ, పలువురు ఆశావర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## -లబ్ధిదారులకు పథకాల మంజూరు ఉత్తర్వులు అందజేత

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు తదితర పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించగా ఆదివారం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల వీరభద్రఫంక్షన్‌హాల్‌లో మంజూరు ఉత్తర్వులను అందజేశారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మరియు భద్రాచలం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బీ.రాహుల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ .. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని రోజున 4 పథకాలను అమలు చేసిందని, మొదటి పథకమైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి



రూ.12వేలు ఇవ్వడం, మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం కొరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా ఆదివారం పథకాల మంజూరు ప్రారంభం సందర్భంగా పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన లబ్ధిదారులు గుర్తించిన రైతు భరోసా 15 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 15 మంది, రేషన్‌కార్డు (కొత్తవి) 41, రేషన్‌కార్డులో చేర్పులు, మార్పులు, తొలగింపులు సంబంధించి 90, ఇందిరమ్మ ఇండ్లు 39 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, పలువురు అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

## ఉత్తమ లైబ్రేరియన్‌గా జానీకు ప్రశంసాపత్రం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఉత్తమ లైబ్రేరియన్‌గా భద్రాచలం పట్టణంలోని గ్రంధాలయ గ్రంధ పాలకుడు ఎస్కే జానీకు ఎంపికయ్యారు. గురువారం భద్రాచలంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణంలో ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు అధికారులు, విద్యార్థి నాయకులు, విద్యార్థులు తదితరులు జానీకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా ఆర్సీవో నాగార్జునరావుకు ప్రశంసా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఖమ్మం రీజియన్ ఆర్‌సీవో నాగార్జునరావుకు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం వరించింది. గురువారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఆవరణంలో ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆర్సీవో నాగార్జునరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు, మాగంటి ప్రసాద్ బాబు జాతీయ నాయకుల పటాలకు పూలమాలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన గావించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించార.ు అనంతరం ఆట ల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. లౌకిక రాజ్యాంగానూ, గణతంత్ర రాజ్యాంగానూ అవతరించడానికి ప్రధానంగా మన భారతదేశం రూపొందించుకున్న భారత రాజ్యాంగం ఈ దేశాన్ని ఎలా పరిపాలించాలో ప్రపంచంలో భారతదేశం ఒక అత్యున్నత ప్రజాస్వామ్య విలువలు కలిగిన దేశంగా ఎలా నిలబడాలో మనకు మార్గదర్శనం చేసిందని, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26వ తేదీ నుంచి మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు.లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో. డైరెక్టర్ మాగంటి సాయి సూర్య,కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎండి బషీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆధ్యాపిక అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*చుంచుపల్లి, జనవరి 26 - ప్రభాతవార్త:*

రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఆళ్ల మురళి, తూము చౌదరి, పెదబాబు, తదితరులు మాట్లాడుతూ... అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనం ఇప్పటికీ అమలు చేస్తున్నాము అంటే ఆయన ఎంతో శ్రమించి పటిష్టంగా ప్రణాళికా



బద్ధంగా రూపొందించారని కొనియాడారు. ఎన్నో పోరాటాలు, ఎంతో మంది త్యాగమూర్తుల వీరోచిత పోరాట పటిమతో బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని ఆ స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహానుభావులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై. శ్రీనివాసరెడ్డి, తలుగు అనిల్, జయంతి మసూద్, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, రావి రాంబాబు, పూనెం శ్రీనివాస్, బాల పాసి, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సక్రెటరీలు గులాం మతిన్, కుంచం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కసనబోయిన రామూర్తి, (రాము) కొత్తగూడెం టౌన్ ప్రేసిడెంట్ మద్దెల జయ సూర్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్లెపు రాజు, సాయి ప్రకాష్, నర్సింగ్ పాసి, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం: పాషా

*కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:*

స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, పార్టీ కార్యాలయంతోపాటు వివిధ బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజా స్వామిక గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతోపాటు మన గనతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు



నగేష్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, యాంద్ర మహేష్, నేరెళ్ల రమేష్, కృష్ణ, ధనలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, రామకృష్ణ, ఇర్ఫాన్, జహీర్, అస్మత్, జోసెఫ్, రాకేష్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికుడికి దక్కిన అరుదైన గౌరవం



*కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణకై తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు కాలనీకు చెందిన చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ చేస్తున్న సేవలకు గాను గణతంత్ర దినోత్సవ వేడుకలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా, అదేవిధంగా జిల్లా అటవీశాఖ అధికారి క్రిష్ణ గౌడ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. ఈసందర్బంగా పలువురు అధికారులు చిన్నారిని అభినందనలు తెలిపారు.

## టీబీజీకేఎస్ కార్యాలయంలో పతాకావిష్కరణ



*కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*

టిబిజి కేఎస్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ముఖ్యఅతిథిగా టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిలు హాజరై జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజేంగ్ సెక్రెటరీ కాగితపు విజయకుమార్, శంకర్, బ్రాంచి సెక్రటరీలు అశోక్, శివ, జయపాల్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, సూరజ్, తిరుపతి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొరుద్దిన్, షరీఫ్, గౌస్, షమ్మీ, చంద్రయ్య, లచ్చి రామ్, సుందర్లాల్ పాసి, పెంట్రాజ్, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయిలయ్య మృతికి రాఘవ సంతాపం

*కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*



సీపీఎం సీనియర్ నాయకులు, సుజాతనగర్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కాసాని ఐలయ్య పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల కార్యదర్శి సత్యనారాయణ (సంపు) బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దమల్ల నరేందర్ నాగబాబు, వినోద్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, సురేందర్, ఆవునురి చంద్రయ్య, శ్రీకాంత్, నరసింహారావు, ఉపేందర్, బాలాజీ, కళ్యాణ్, సాంబ, రమేష్, చిన్న, చిల్డ్ రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్‌లో గణతంత్ర వేడుకలు

*కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కొత్తగూడెం ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్‌రావు, క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువు అవార్డును అందుకున్న కొచ్చర్ల

*కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*



గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీవిద్యోపాసకులు, ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ కొచర్ల సురేష్ కుమార్‌కి ఉత్తమ గురువు అవార్డును జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా అందజేశారు. ఇటీవల కాలంలో డాక్టర్ కొచర్ల సురేష్ కుమార్ కి " తెలుగు కీర్తి జాతీయ ప్రతిభ పురస్కారం " వచ్చినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్ ఉత్తమ గురువు అవార్డు ని అందజేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



*పాల్వంచ టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*

76వ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు జలీల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, రాము నాయక్, కొమ్మరాజు విజయ్, చింతా నాగరాజు, దొప్పలపూడి సురేష్, శనగరాంచందర్, నల్లమల సత్యం, బాబు, కిలారు నాగ మల్లేశ్వర రావు, రూరల్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల రమేష్, సంజీవ రెడ్డి, అరిగే గోపి, ఓబీసీ రూరల్ నాయకులు కట్టా సోమయ్య, వీరమల్లగణేష్, సాంబయ్య, వెంకటేశ్వర చారి, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమిశెట్టి భార్గవ్, గండు భరత్, సతీష్, వేమా రాంబాబు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీనివాస రావు, మైనారిటీ నాయకులు షేక్ చాంద్, లోకల్ స్టార్ దస్తగిరి, అబ్దుల్లా, ఎస్టీ సెల్ నాయకులు లింగ్యా నాయక్, మాలు, బాలు నాయక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సన్నీ, తరుణ్, తేజ మహిళా కాంగ్రెస్ మురారి పద్మ, నియోజకవర్గ సోషల్ మీడియా కోర్డినేటర్ షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ సొసైటీ కార్యాలయంలో పతాకావిష్కరణ

*పాల్వంచ టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*



76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పాల్వంచ మండలంలోని రైతులకు సేవలందించడమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బర్ల వెంకటరమణ, సొసైటీ సీఈవో బి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



*కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:*

స్థానిక భజనమందిర్ రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎంతో సగర్వంగా ఎగురవేశారు. మన జాతీయ నాయకులు, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకొని వారి ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేయాలని, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘననివాళి అర్పించారు. విద్యార్థులు దేశ భక్తి గీతాలకు నృత్యములు చేసి, పాటలు పాడి ఆనందించారు.

# ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:
76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. మన వంతు భాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, జిల్లా కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ , ఓఎస్డి కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ ఆవిష్కరించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హేమచంద్రపురంలో ఉన్న జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో, ఓఎస్డి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివి

రుద్రంపూర్, జనవరి 26 - ప్రభాతవార్త:



దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రాలు, ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమేనని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అన్నారు. రామవరం లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరువలేనివని ఆయన కొనియాడారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గణతంత్ర వేడుకలలో వడ్డెర సంఘం సభ్యులు సంపత్, మల్లేష్, శంకర్, రాజేష్, సారయ్య, సాగర్, సమ్మయ్య, సురేష్, రాములు, కనకరాజు సారయ్య నాయకులు భీముడు ,రుక్మిణి, వాలి, రుక్మిణి నాగేశ్వరావు, కృష్ణారావు, చిలుక రాజయ్య ,పోశం శ్రీనివాస్, కొమరయ్య ,సకినాల సమ్మయ్య ,దబిడి, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని ఐలయ్య మృతి నిరుపేదలకు తీరనిలోటు



కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:
సీపీఎం రాష్ట్ర సీనియర్ నేత, కామ్రేడ్ కాసాని ఐలయ్య మరణం పార్టీకి, నిరుపేదలకు తీరని లోటని సీనియర్ కాంగ్రెస్ నేత కోనేరు సత్యనారాయణ అన్నారు. సుజాతనగర్‌లో కామ్రేడ్ కాసాని ఐలయ్య సంతాపసభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేరు మాట్లాడుతూ... ఆయన నిరుపేదల కోసం చేసిన పోరాటాలను వివరించారు. నిరంతరం నిరుపేదల కోసమే పరితపించే మహానాయకుడు కాసాని అని అన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:
76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ములకలపల్లి మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ములకలపల్లిలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పుల్లయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో రేవతి, ఉపాధిహామీ కార్యాలయంలో ఏపిఓ హుస్సేన్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ అరుణ్‌బాబు, పిఏసిఎస్‌లో సిఇఓ కుంచారపు శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్‌లో కిన్నెర రాజశేఖర్, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ సాయి కల్యాణ్, పశువైద్యశాలలో డాక్టర్ పి రామకృష్ణ, అటవీ కార్యాలయంలో రేంజర్ రవి కిరణ్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, పలు సంఘాల ఆధ్వర్యంలో జెండావందన కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రజలందరూ దేశాభివృద్ధికి తమవంతు కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు



కొత్తగూడెం టౌన్, జనవరి 26 - ప్రభాతవార్త:
76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామవరం సాధన గ్రౌండ్‌లో ఎంఎంసీసీ యూత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే కప్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో ఎంసీసీ యంగ్ స్టార్స్ తలపడగా విజేతగా నిలిచింది.

## ఏరియాలో సీఎండీ విస్తృత పర్యటన



రుద్రంపూర్, జనవరి 26 - ప్రభాతవార్త:
కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల దాదాపు 2కోట్ల వ్యయంతో ప్రగతి వనం పార్క్ వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా సీఎండీ ఎన్. బలరాం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా జిఎం కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగస్తులు, చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు అనువుగా ఉండే విధంగా నిర్మించినటువంటి ఈ ఆధునికరించిన ప్రగతివనం పార్క్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం ఉద్యోగస్తుల సంక్షేమ కార్యక్రమాలను చేయుటంలో ముందుంటారని కొనియాడారు, ముందుగా ఆధునికరించిన ప్రగతివనం ఎకో పార్క్ ట్యాంక్ బండ్ ను ప్రారంభించారు. అనంతరం కేఫెటీరియా గృహాన్ని మరియు కళ్యాణవనం పార్కును ప్రారంభించారు. అనంతరం దాదాపు 85 లక్షల వ్యయంతో పచ్చగడ్డితో ఏర్పాటు చేసిన గౌతమ్‌పూర్ ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యనికి, ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి ఉద్యోగస్తులు తప్పక వారి నిత్య జీవితంలో క్రీడలకు కొంత సమయం కేటాయించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) (ఆపరేషన్స్) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం (సివిల్) టి. సూర్యనారాయణ, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున్ రావు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఏ ఉపేంద్ర బాబు మరియు కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## దేశభక్తిని చాటుకున్న చిన్నారి

రుద్రంపూర్, జనవరి 26 - ప్రభాతవార్త:



చిన్నతనం నుంచే దేశభక్తిని పిల్లల్లో పెంపొందిస్తే వారు పెరిగి పెద్దైన తర్వాత మంచి పౌరులుగా దేశానికి ఉపయోగపడతారని ఈ చిన్నారి నిరూపిస్తోంది. రుద్రంపూర్ గోఫ్ ఏరియాకు చెందిన ఐజా ఫారిహా అనే చిన్నారి స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతోంది. అయితే గణతంత్ర దినోత్సవం సందర్భంగా తమ ఇంటి ముందు ఆ చిన్నారి రంగురంగుల ముగ్గులతో ఓ చిన్నారి జాతీయ జెండాను పట్టుకొని వెళ్తున్న ముగ్గును తన చిట్టిచిట్టి చేతులతో తీర్చిదిద్ద అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది చూసిన పలువురు ఆ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జూలూరుపాడు, జనవరి 26 - ప్రభాతవార్త:



76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రైవేటు ప్రభుత్వ కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. సర్కిల్ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ స్వాతి బిందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బి వెంకటేశ్వర్లు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం, ట్రాన్స్కో కార్యాలయం, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు

## పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, జనవరి 26 - ప్రభాతవార్త:
మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వరల్డ్ వైస్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ జాయింట్ సెక్రటరీ సౌత్ ఇండియా పూదరి శ్యాంకుమార్ ఆధ్వర్యంలో చాతకొండ ఉన్నత పాటశాలలో, లక్ష్మీదేవిపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు బహుతులు అందించారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో గణతంత్ర వేడుకలు



రుద్రంపూర్, జనవరి 26 - ప్రభాతవార్త:
మండలంలోని దన్‌బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఫాదర్ ఉదయ భాస్కర్ రెడ్డి ( హైదరాబాద్ లోని న్యూ బోయగూడా) విచ్చేశారు. ఆయన చేతుల మీదుగా పతాకావిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జి రెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ



## చిలుకూరు గ్రామంలో గ్రామసభ విజయవంతం

*మధిర జనవరి 26 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం నాడు ఆదివారం నుండి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు మండలంలో మోడల్ గ్రామంలో ఎంపిక చేసిన చిలుకూరులో నిర్వహించిన గ్రామసభ విజయవంతమైనది. గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తో పాటు తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో సాయి దీక్షిత్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఎం జానకి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేసే ప్రక్రియతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అలాగే రైతు భరోసా కింద దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ రైతు భరోసాను అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అర్హులందరికీ అందజేయడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. మధిర మండలంలో మోడల్ గ్రామంలో చిలుకూరు ఎంపిక చేసుకొని లబ్ధిదారుల అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరిగిందని ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చావా వేణు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, పాటిబండ్ల సత్యంబాబు, సర్పంచులు బొమ్మకంటి హరిబాబు,కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వరరెడ్డి, రామారావు, వనజ బాహటం, బొగ్గుల నాగిరెడ్డి, మువ్వా విజయబాబు, రాయల ప్రసాద్, ఒట్ల రాంబాబు, పగిడిపల్లి డేవిడ్, కరివేద రాంబాబు, ఎస్కే జాంగిర్, బాజీ , బొల్లెదు రాజేంద్ర , లబ్ధిదారులు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గార్లపాడుంలో నాలుగు పథకాల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేత

*బోనకల్: ప్రభాతవార్త,,*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల జారీకై ప్రారంభోత్సవంలో భాగంగా మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఆదివారం నాలుగు పథకాల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా మంజూరి పత్రాలను అందజేశారు. దీనిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 27 మంది, రైతు భరోసా కు 632 మంది, ఇందిరమ్మ ఇల్లు 22 మంది, కొత్త రేషన్ కార్డులు



31మంది లబ్ధిదారులు ఎంపికయ్యారు. ఎంపికైన లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్ రెడ్డి , మండల తసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్, ఎంపీడీఓ రూరావత్ రమాదేవి, గిర్దావర్ 1 గుగులోతు లక్ష్మణ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఇంకా అర్హులు ఉండి ప్రభుత్వం ప్రకటించిన పథకాలలో పేర్లు రానివారు ఉంటే చెందవద్దని, ఇది నిరంతర ప్రక్రియ అని మరల మండల పరిషత్ కార్యాలయంలో గాని, గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. నాలుగు పథకాల అమలుతో పేద ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేసిందని, మంజూరి పత్రాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపిఓ బసవోజు కృష్ణకుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, తదితర నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతర పేదలకు అందిస్తాం

## రేపల్లేవాడ గ్రామంలో గ్రామసభ విజయవంతం

*చింతకాని జనవరి 26 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం నాడు ఆదివారం నుండి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు మండలంలో మోడల్ గ్రామంలో ఎంపిక చేసిన రేపల్లెవాడ నిర్వహించిన గ్రామసభ విజయవంతమైనది. గ్రామ ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదు పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తో పాటు తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ఎంపీడీవో రేబల్లె రామయ్య ఏవో మానస తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులను



పంపిణీ చేసే ప్రక్రియతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అలాగే రైతు భరోసా కింద దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ రైతు భరోసాను అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అర్హులందరికీ అందజేయడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు... మండలంలో మోడల్ గ్రామంలో రేపల్లెవడ ఎంపిక చేసుకొని లబ్ధిదారుల అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరిగిందని ఇదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపీ , లబ్ధిదారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాయన్నపేట లో ఉచిత వైద్య శిబిరం

*బోనకల్. ప్రభాతవార్త,,*

లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ఐ కేర్ హాస్పటల్ వైరా వారి ఉచిత కంటి వైద్య శిబిరం బోనకల్లు మండలం రాయన్నపేట గ్రామంలో ఆదివారం నిర్వహించారు. లయన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్యులు ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేయడంతో పాటు అవసరం ఉన్నవారికి మందులు అందించి ఆపరేషన్ చేయవలసి వచ్చిన వారి వివరాలను నమోదు చేసుకొని ఐ కేర్ హాస్పిటల్ లో జరిగే కంటి ఆపరేషన్లకు హాజరుకావాలని సూచించారు. ఉంద్రు శ్యామ్ బాబు ఉంద్రు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ ధ్యేయం అన్నారు .ఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహించామని, రాయన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు కంటి పరీక్షలు చేశామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి చంద్ర, కాంగ్రెస్ నాయకులు కార్నాటి రామకోటేశ్వరరావు, ఆర్.ఎం.పి డబ్ల్యూ ఏ టి ఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, కొంగర పూర్ణచంద్రరావు, బొమ్మినేని నాగేశ్వర్రావు, చావా నాగేశ్వరావు, పారా వెంకటేశ్వరావు, కర్నాటి స్వాతి పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం..

*బోనకల్. ప్రభాతవార్త,,*

మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ పొన్నం చందర్. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రమాదేవి. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మధుబాబు. ఎన్ఎస్పిడిఈ కార్యాలయం వద్ద తమ్మారపు వెంకటేశ్వర్లు. పి హెచ్ సి వద్ద డాక్టర్ స్రవంతి. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కోలా రాజేశ్వరి. స్థానిక కోపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షులుచావా వెంకటేశ్వరరావు. మండలంలోని 22 గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద. ప్రభుత్వ. ప్రైవేటు కళాశాల. పాఠశాలల తో పాటు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు వద్ద. ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శాస్త్రి. ఆర్ ఐ గుగ్గులోత్ లక్ష్మణ్ నాయక్. ఏపీవో. ఏపిఎం. సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు. టిఆర్ఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. సిపిఎం నాయకులు. బిజెపి నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవం.

*ముదిగొండ ప్రభాతవార్త.*

మండల పరిధిలోని యడవల్లి మండల ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా హైస్కూల్ విద్యార్థులు పిరమిడ్స్ వేయడం జరిగింది. వీటితోపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హై స్కూల్ విద్యార్థినుల యొక్క కరాటే విన్యాసాలు అబ్బురపరిచాయి. తర్వాత విద్యార్థులకు క్రీడా పోటీలలో గెలిచినటువంటి వారికి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. హైస్కూల్లో సాయంత్రం పూట నిర్వహించే అదనపు తరగతుల కోసం విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు పలువురు గ్రామ పెద్దలు తల్లిదండ్రులు విరాళాలు అందించడం జరిగినది. గ్రామ పెద్దలు సైదులు విద్యార్థుల అల్పాహారం కోసం పదివేల రూపాయలు అందజేయడమే కాక పాఠశాలకు లాప్ టాప్ ను అందిస్తామని తెలియజేశారు. మరొక గ్రామ పెద్ద కందిమళ్ళ వీరబాబు గారు కొత్త పాఠశాలను ప్రారంభించడానికి గ్రామంలోని ఉన్న అన్ని పార్టీలు మరియు పెద్దల సహకారంతో అక్కడికి షిఫ్ట్ చేయడానికి కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగలక్ష్మి, మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లా గారు, రెండు పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి క్రికెట్ కు ఎంపిక. క్రీడల్లో సత్తా చాటుతున్న బాణాపురం విద్యార్థులు

*.ముదిగొండ ప్రభాతవార్త.*

మండల పరిధిలోని బాణాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బెందు రేవతి అనే విద్యార్థి క్రీడల్లో తన ప్రతిభను చూపుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక అవుతూ ఇప్పుడు జాతీయస్థాయి క్రికెట్ టీమ్ లో చోటు దక్కించుకున్నది.

బాణాపురం పాఠశాలలో చదువుకొని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారు ఇప్పుడు క్రీడల్లో కూడా బాణాపురం ఉన్నత పాఠశాల అంటే మన ఖమ్మం జిల్లాలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించడానికి పి ఈ టి శ్రీనివాస్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి గ్రామానికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మంచి పేరును తెస్తున్నందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు బిందు రేవతికి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికంటి వెంకటేశ్వర్లు, వట్టుకూటి వెంకటేశ్వర్లు, ఉన్నం పూర్ణచంద్రరావు, బె ందులక్ష్మణ్, చట్టు నగేష్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి 40 వేల కోట్ల ఖర్చు

**ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దుతాం**

**పేదలకు త్వరలో ఉచితంగా సన్న బియ్యం**

**ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం అందుబాటులోకి**

**రఘునాథపాలెం మండలం మల్లెపల్లి ప్రజాపాలనలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**ఖమ్మం బ్యూరో జనవరి 26, ప్రభాతవార్త**

రఘునాథపాలెం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం రఘునాథపాలెం మండలం మల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆర్థికంగా బలంగా ఉన్న వారికి కాకుండా పేద ప్రజలకు చేరాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తికి పథకం రాకుండా ఉండవద్దని, అదే సమయంలో అనర్హులకు చేరవద్దని, గ్రామ సభల ద్వారా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరగాలని అన్నారు. మన జిల్లాలో కష్టపడి పని చేసే అధికారులు ఉన్నారని, ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేందుకు అర్ధరాత్రి వరకు కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో అధికారులు ప్రభుత్వ సిబ్బంది, పోలీసులు చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకు సక్రమంగా పని చేస్తున్నారని ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, ఆ పేరు నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రఖజానాలో నిధులు లేవని, ప్రభుత్వం అందించే



నిధులను జాగ్రత్తగా వినియోగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. నెలకు 350 కోట్లు ఖర్చు చేస్తూ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయల సరఫరా చేస్తున్నామని, పేదల గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతుందని , పేదలకు అనారోగ్య సమస్య వస్తే ఆరోగ్యశ్రీ క్రింద 10 లక్షల వరకు కార్పొరేట్ సాయి వైద్యం అందుతుందని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పవిత్రమైన రోజు 4 పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో ముందస్తుగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు 7600 కోట్లు విడుదల చేశామని మంత్రి తెలిపారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ కింద ప్రభుత్వం 21 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద ఎకరానికి 12 వేల చొప్పున వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ గ్రామంలో 193 మంది రైతులకు ఎకరానికి 6 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను 4 రోజులలో స్క్రూటినీ చేసి అర్హులకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు అందిస్తున్నామని, మొదటి దశలో గుడిసెలో ఉండే పేదలకు ఇస్తామని, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల అందిస్తున్నామని అన్నారు. భూమి లేని ఉపాధి హామీ కూలీలు 20 రోజులు పని చేస్తే సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సన్న రకం ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చామని, మన జిల్లాలో 150 కోట్లు బోనస్ ఇచ్చామని అన్నారు. కలెక్టర్ ఏం తింటున్నారో పేదలు అదే బియ్యం తినాలని పేదలకు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని అన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎన్ని వేల కోట్ల ఖర్చు జరిగినా సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం భరిస్తుందని, మొదటి సంవత్సరంలో రైతుల సంక్షేమానికి 40 వేల కోట్ల పైగా ఖర్చు చేశామని అన్నారు. త్వరలో రైతుల పొలాలకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించి పంట బీమా పథకం అమలు చేస్తామని అన్నారు. కొణిజెర్ల లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ చివరి దశకు చేరుకుంటుందని, ఉగాది నాటికి పూర్తి చేసుకుంటే రైతులకు ఉపయోగపడు తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట టన్నుకు 20 వేల 500 ధర ఉందని, సంవత్సరానికి మనకు లక్షన్నర నుంచి 2 లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. రైతుల ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం ఉగాది నాటికి పూర్తి చేయాలని, మండల రైతాంగం పైప్ లైన్ పనులకు ఎక్కడ ఆటంకం కల్గించవద్దని అన్నారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకుని వస్తామని అన్నారు.

ఈ మండలం లో విద్యకు సంబంధించి మంచి విద్యా సంస్థలు ఏర్పాటు చేశామని, పిల్లలను బాగా చదివించుకోవాలని , ఆదర్శ మండలంగా రఘునాథపాలెంను తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో 38 కోట్లతో మౌళిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని అన్నారు. 34 ప్రభుత్వ పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ ప్రోగ్రాం క్రింద స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ లోపు నూతన వైద్య కళాశాల పూర్తి చేసుకొని కొత్త బ్యాచ్ ప్రారంభిస్తామని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం మన జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని అన్నారు. నూతనంగా నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామ సభలలో చర్చించి పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ప్రతి పథకం చివరి లబ్ధిదారుడి వరకు పథకాలు చేరే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిసిఎస్ఓ చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**

రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా గ్రామం వద్ద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి, స్థానిక రైతులతో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రైతులు సహకారం ఇచ్చి పైప్ లైన్ వేయడానికి ఎంత త్వరగా ముందుకు వస్తే రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం ఇక యుద్ధమే

**ఇంటి స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల ఆందోళన బాట**

**గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ విగ్రహానికి వినతి**

**ఇంటి స్థలాలను సాధించేంత వరకు దశల వారిగా ఆందోళన**

**రాష్ట్ర టియుడబ్ల్యుజె (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి రాంనారాయణ**

**ఇంటి స్థలం వచ్చేవరకు ఆందోళన ఆగదు ఆకుతోట ఆదినారాయణ**

**ఖమ్మం జనవరి 26, ప్రభాత వార్త:**

ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గణతంత్ర దినోత్సవం రోజు జర్నలిస్టుల లోకం కదలివచ్చింది. దశాబ్దాల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ను అమలు చేయాలని కోరుతూ ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కదిలివచ్చిన జర్నలిస్టులు ముక్తకంఠంతో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్నారు. ఆదివారం జర్నలిస్టులంతా తమ న్యాయమైన హక్కు ను కల్పించాలని అంబేద్కరుడిని వేడుకున్నారు . గడిచిన దశబ్దకాలంలో జర్నలిస్టుల నోటికాడికి వచ్చిన ముద్దను లాక్కుంటున్నారని, మళ్ళీ ఈసారికూడా అదే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఒక ఖమ్మం జిల్లాలోనే జర్నలిస్టుల హౌజింగ్ సొసైటికి ప్రభుత్వం 23.3 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే అనుమతి పత్రాన్ని కూడా జారీ చేసిన తరువాత ఈ




ప్రక్రియను అర్థాంతరంగా నిలిపివేయడం జర్నలిస్టుల ఇరవై ఏళ్ళ ఆశలపై నీళ్ళు చల్లినట్లయ్యిందని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇళ్ల స్థలాల కోసం ఇక ఉద్యమమే: రాంనారాయణ**

ఖమ్మం లో ఇళ్ళ స్థలాల కోసం దశలవారిగా ఆందోళనకు జర్నలిస్టులంతా సిద్దంగా ఉండాలని టియుడబ్ల్యుజె(ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ పిలుపునిచ్చారు. ఈరోజు నుంచే ఉద్యమకార్యాచరణ ప్రారంభం అయ్యిందని ఇది ఆరంభమేనని అవసరం అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి అక్కడే దిగ్బంధనం చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆశ చూపాయని , గత ప్రభుత్వంలో ఏకంగా జీవో జారీ చేసి స్థలాన్ని కూడా కేటాయించిందని దానిని అమలు చేయడంలో మాత్రం ఎందుకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించారని, ఇటీవలనే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలను ఇప్పించారని , హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జర్నలిస్టులకుఇళ్ళ స్థలాలను ఇప్పించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఖమ్మం జర్నలిస్టుల హౌజింగ్ సొసైటికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ఇతర జిల్లాలో ఎక్కడ స్థలాన్ని కేటాయించిన దాఖలాలు లేవన్నారు. స్థల కేటాయింపు తోపాటు ప్రభుత్వ ఆమోదం ఉన్నందున తక్షణమే ఇళ్ల స్థలాలను పంపిణి చేసేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చొరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కేవిధంగా క్రిషి చేయాలని కోరారు. జర్నలిస్టులంతా ఒకే త్రాటిపైకి వచ్చారని ఇందులో ఏమాత్రం అనుమానం లేదన్నారు.

టియుడబ్ల్యు జె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టులకు గత ప్రభుత్వం 23 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసిందని, అటువంటి జీవో అమలు చేయవలసిన పాలకులు నేడు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతికి అందినట్లే అంది అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని, గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ, సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వెళ్ళి బుచ్చారు. అంతా రేడి అయిందనుకున్న తరుణంలో అద్రశ్య శక్తి అడ్డుకుందని సమాచారం ఉందని సమాజసేవ కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల సానుకులంగా వ్యవహరించాలని కోరారు నేడు అంబేద్కర్ కు ఇచ్చే వినతి పత్రం తో మొదలయ్యే జర్నలిస్టుల ఆందోళన మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు ఈ పోరాటం కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సొసైటి అధ్యక్షులు కనకం సైదులు టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు , సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావ్, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్)జిల్లా కార్యదర్శి చిర్రావి, జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేశ్ బాబు, రాంబాబు, జగదీశ్, జానీ, రాఘవ, చక్రి స్థంభాద్రి హౌజింగ్ సొసైటి కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి వై సాంబశివరావు టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రవి, టౌన్ రిపోర్టర్లు రాంబాబు హరీశ్, మోహన్, నాగేశ్వర్ రావు, తిరుపతి, సాయి , ప్రసాద్ రావు, నారాయణరావు, మహిళా జర్నలిస్టులు, ఈశ్వరీ రోజా, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు అలస్యం అప్పారావు, నాగరాజు తో పాటు ,సుధాకర్, విజయ్, వినయ్, రాజు, ఐజెయు నాయకులు మాటేటి వేణుగోపాల్, మైస పాపారావు ,మైనోద్దిన్, మామిడాల భూపాల్ రావు, తాళ్ళూరి మురళీ క్రిష్ణ, సాల్లెమహెందర్, టీవి9నారాయణ, జనతా శివ, జనార్దన చారి, నామ పురుషోత్తం, కళ్యాణ్, వసుపులేటి సత్యనారాయణ, ఉషోదయం శ్రీనివాస్, వేణుగోపాల్ , మేడి రమేశ్ రఘునాథపాలేం, ఖమ్మం అర్బన్ మండలాల పాత్రికేయులు కూడాభారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంతోపాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



## టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఘనంగా గణతంత్ర వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధిటి యు డబ్ల్యూ జే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, యూనియన్ నగర కమిటీ అధ్యక్షుడు మైస పాపారావు కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, మహేందర్, భూపాల్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మొహీద్దీన్, జనార్ధన చారి, ఏలూరు వేణుగోపాల్‌రావు, పసుపులేటి సత్య నారాయణ, మేడి రమేష్, కళ్యాణ్, సబ్ ఎడిటర్ కొమ్మినేని ప్రసాదరావు, అప్పారావు, సురేష్, నాగేశ్వరరావు, మధులత పాల్గొన్నారు.



## ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

**ఖమ్మం జనవరి 26 ప్రభాత వార్త :**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోక ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నరేంద్ర, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, సంతోష్, హుస్సేన్, పులి శ్రీను, పానకాలరావు, వినోద్, ఈశ్వరి,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, మందుల వెంకటేశ్వర్లు, రోజా, మోదుగు శ్రీధర్, రవి తిరుపతిరావు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 26, ప్రభాత వార్త:**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజి రెజొనెన్స్ స్కూల్ లో 76వ గణతంత్ర దిన్సోతవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు . సర్వసత్తాక సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిందని, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితమే ఈ రిపబ్లిక్ డే అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్స వ వేడుకలను పాఠశాల నిర్దేశకులు ఆర్. వి. నాగేంద్రకుమార్, నీలిమ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నీలిమ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నగరంలోని వి.డి.వోస్ కాలనీలో ని సర్వ జ్ఞ



## న్యూఇరా లో ఘనంగా గణతంత్ర వేడుకలు

న్యూఇరా పాఠశాలలో పాఠశాల చైర్మన్ ఐ.వి. రమణారావు, డైరెక్టర్ డా.భూమేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని జాతిపిత మహత్మగాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా మువ్వన్నెల



జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ్యేతర సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హార్వెస్ట్‌లో..

హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో 76వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ పార్వతీరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, హార్వెస్ట్





జూనియర్ కళాశాల అకడమిక్ హెడ్ మీనన్ రెడ్డి సెంటర్ హెడ్ నరసింహారావు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు నరేష్ కుమార్ ప్రసాదరావు డీసీపీ



లు సుశీల్ సింగ్ కుమార్ స్వామి విజయబాబు శిక్షణ ఐపిఎస్ రిత్విక్ సాయి నగర ఏసిపి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## న్యూవిజన్లో అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 26, ప్రభాత వార్త:**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా న్యూవిజన్ పాఠశాలలో త్రివర్ణ పతాకాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి అబాద్ అలీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్, డైరెక్టర్ సి.హెచ్. స్ఫూర్తి, ప్రిన్సిపాల్స్ కె. మాధవి, ఎన్. శ్రీలేఖ ముందుగా జాతిపిత మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిహెచ్. జి.కె. ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సి.హెచ్. స్ఫూర్తి, ప్రిన్సిపాల్ అబాద్ అలీ, సిహెచ్. మాధవి, ఎన్. శ్రీలేఖ పాఠశాల ఎ.ఒ., డి.వెంకటరెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## కపిల్ చిట్స్ నూతన డైరీ ఆవిష్కరణ

**ఖమ్మం జనవరి 26, ప్రభాత వార్త:**

కపిల్ చిట్స్ స్తంభాద్రి బ్రాంచ్ మేనేజర్ శీలం వెంకటేశ్వర్ రెడ్డి అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2025 కపిల్ చిట్స్ డైరీ ని ప్రెస్ క్లబ్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాం బాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్టులు సంతోష్, పానకల రావు, రజినీకాంత్, జి.నాగేశ్వరరావు, యాదగిరి, కృష్ణారావు, శ్రీధర్, మూల జీవన్ రెడ్డి యాదగిరి, ఉపేందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 26 ప్రభాత వార్త**

టిడిపి కార్యాలయంలో.. తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో 76.వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరిష్ ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు కొండబాల కర్ణాకర్ గారు జెండా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్ , మంద వెంకట నారాయణ, చావా రామారావు, మందపల్లి రజిని, కామా అనిత , చంద్ర రవికుమార్, పాలడుగు కృష్ణ ప్రసాద్, మీగడ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో..**

ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో గౌరవ మేయర్ గారితో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గణతంత్ర దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కార్పొరేషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**25వ డివిజన్ లో ఘనంగా 76వ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, న్లి కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు సారధ్యంలో 76వ గణతంత్రవ దినోత్సవ వేడుకలు డివిజన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అలరించిన గాన మాధురి

**ఖమ్మం కల్చరల్ జనవరి 26 ప్రభాతవార్త:**



ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన గాన మాధురి కార్యక్రమం ప్రేక్షకులకు అలరించింది. మొట్ట మెదటి సారిగా హిందీ , తెలుగు సినీ మధుర గీతాలు కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉప మేయర్ ఫాతిమా జోహారా , సుడా డైరెక్టర్ ముక్తర్ పాషా , న్యాయవాది , విజ్ఞాన్ స్కూల్ అధినేత జాబిశెట్టి పాపారావు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ పాల్గొన్నారు . ఈ గాన మాధురిలో గాయని గాయకులు ఎస్కె అంజాద్ పాషా , కె జనార్దన్ రావు , ఏండి జాఫర్ , ఎస్ ప్రకాష్ , మాలతీ నాయుడు , కీర్తన , ఝూన్సీ లు తమ మధురమైన గానంతో ఖమ్మం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.రవీందర్ వ్యాఖ్యతగా వ్యవహరించారు .

# ప్రగతిలో సింగరేణి భూమిక కీలకం

## ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సింగరేణి సంస్థ భూమిక కీలకమైందన్నారు. రాష్ట్రానికి ఆదాయం



సమకూర్చడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తే సంస్థ లక్ష్యమని, ప్రత్యేకంగా కార్మికుల సంక్షేమానికి సంస్థ పెద్దపీట వేస్తుందన్నారు. సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలనే కాక అధికోత్పత్తిని సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టికృషితో అధిగమించాలన్నారు. ముఖ్యంగా యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాధకత



విషయంలో మణుగూరు ఏరియాపై ఎంతో నమ్మకం ఉందని, ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసిన నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించడం ద్వారా ఏరియా ప్రత్యేకతను చాటుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశం మేరకు సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్



డైరెక్టర్ ఎన్.బలరాంనాయక్ ఆధ్వర్యంలో బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పాదకతలో ఎన్నో రికార్డులు సృష్టించబోతున్నామనడంలో ఎలాంటి సందేహం లేదర్నారు. 2024-25 ఏరియా వార్షిక లక్ష్యం 127.6 లక్షల టన్నుల ఉత్పత్తిని సమిష్టి కృషితో సాధిస్తామని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులను సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకోగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఏరియా అధికారులు డి.శ్యాంసుందర్, డి.వెంకటేశ్వర్లు,వెంకటరమణ, జె.వీరభద్రరావు, వీరభద్రుడు, మదన్‌నాయక్, డాక్టర్ మేరీ విజయకుమారి, కె.శ్రీనివాస్, పీవీ.అవినాష్, వి.రామేశ్వరరావు, సింగు శ్రీనివాస్, డి.నరేష్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త,

మణుగూరు మండలంలో రిపబ్లిక్ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకులు,





అసోసియేషన్లు, యూనియన్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, నిర్వాహకులు, పార్టీల నేతలు, విద్యాసంస్థల యజమాన్యాలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మణుగూరు బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి, బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్న, మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, మున్సిపాలిటీ కార్యాలయంలో



మున్సిపల్ కమిషనర్ యాదగిరిగౌడ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సతీష్‌కుఆర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్టీసీ డిపో నందు మేనేజర్ శ్యాంసుందర్, ఆయా పార్టీ కార్యాలయాల నందు ఆయా పార్టీల నేతలు, మణుగూరు ఏరియా యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో



ఆయా యూనియన్ల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను



ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీల సెక్రెటరీలు జెండాలు ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల నందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త,

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం లంకమల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్‌ప్రభుత్వం ఒకొక్కటిగా అమలుచేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చినమాట తప్పకుండా అన్నిపథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ అమలులో భాగంగా రైతుభరోసా, రైతు ఆత్మీయభరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. మణుగూరు మండలంలో లంకమల్లారం గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన మాటప్రకారం



అన్నిహామీల అమలుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. తొలుత పెద్దఎత్తున ప్రజలు ఎమ్మెల్యే పాయంకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో కె.దామోదర్‌రావు, మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజాభవన్‌లో ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం మౌళిక రూపాన్ని, విలువలను కాపాడుతూ మహనీయుల ఆశయాలను కొనసాగించాగించడం అందరి బాధ్యత అన్నారు. ప్రజలకు మరింత దగ్గర అవుతూ ప్రజలకు మెరుగైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు. అనంతరం పినపాక నియోజకవర్గ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఫ్రెండ్లీ క్రికెట్‌మ్యాచ్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓల్డ్‌స్టోర్స్ గ్రౌండ్ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ క్రీడామైదానంలో వాకర్స్‌టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్‌మ్యాచ్ నిర్వహించారు. తొలుత 76వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కటకం సతీష్, సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రావులపల్లి రామ్మూర్తి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వడ్డానం రమేష్, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, బోశెట్టి రవి, బాంబే వెంకటేశ్వరరావు, శంకర్, కురిమేద శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్‌కుమార్, రామిరెడ్డి, వినీల్, సంతోష్, సుమన్, కిరణ్, జగదీష్, రమేష్, పసునూరి రాము, ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీఅవార్డు పట్ల హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 26 :



మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల మణుగూరులో ఎవన్మార్పీఎస్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మందాకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమ్ము హుస్సేన్ మాదిగ, గంగపురి మోహన్‌రావు, కృష్ణ, వెంకన్న, నాగరాజు, సాయికుమార్, సతీష్, గౌతమి, తిరుపమ్మ, వెంకటమహాలక్ష్మి, కళమ్మ, నాగేంద్ర, పద్మ, కనకన్న, రమేష్, మీనాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**ఇల్లెందు, జనవరి 26, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణం, మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ జానీ పాషా, పట్టణ అధ్యక్షులు డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, ఉల్లింగ్గ సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఇల్లందు డిఎస్పి కార్యాలయంలో... డీఎస్పీ చంద్రబాను, పోలీస్ స్టేషన్లో సీఐ బత్తుల సత్యనారాయణ పతాక ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో... ఎంపీడీవో ధన్ సింగ్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్



శ్రీకాంత్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేశారు. ఇల్లందు న్యాయస్థానంలో... న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, సబ్ జైల్లో సూపరిండెంట్ చంద్రశేఖర్ రావు జెండా ఎగరవేశారు. జీసిసి కార్యాలయంలో మేనేజర్ నరసింహారావు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని పతాకావిష్కరణ చేశారు. తహసిల్ కార్యాలయంలో... తహసిల్దార్ కోట రవికుమార్ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ లో... ఇల్లందు ప్రెస్ క్లబ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, అన్నారపు వెంకటేశ్వర్లు, మాటేటి మధు, తాడూరి రాజశేఖర్, డానియల్, నందు, సంతోష్, విజ్ఞాన్, రాజేష్, రమేష్ తదితరులు ఉన్నారు. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో... 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముద్రగడ వంశీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, బారాస ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం జగదాంబ సెంటర్ వద్ద పార్టీ వ్యవ స్థాపకుడు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# లిస్టులో పేరు లేనివారు ఆధైర్య పడొద్దు...

## అర్హులకు అందుతాయి...పథకాలు నిరంతర ప్రక్రియ

**టేకులపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:** లిస్టులో పేరు లేనివారు ఆధైర్య పడొద్దని అర్హులందరికి పథకాలు అందుతాయని,పథకాలు నిరంతర ప్రక్రియని ,అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ,భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పైలెట్ ప్రాజెక్టు కింద కోయగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపికైన కుటుంబాలకు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కొయగూడెం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్లు 395 అర్హులకు అందించామని, ఇంకా అర్హులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, వెంటనే వాళ్ళని అర్హులుగా గుర్తించి పథకాలు అందజేస్తామని తెలిపారు. జిల్లాలోనే టేకులపల్లి మండలం ప్రత్యేకమని వ్యవసాయం చేయడంలో అన్నిట్లో కొత్తదనం మొదలయ్యేది టేకులపల్లి లోనే అని కలెక్టర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందించడం జరుగుతుందని గత పాలకులు చెప్పింది కొండంత చేసిందని,గోరంత అని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక గ్రామ సభల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు హెచ్చరించారు. కాబట్టి ఎవరు నిరాశ చెందాల్సిన పనిలేదని అర్హత గల వ్యక్తులు మళ్లీ



దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ , డిఎస్పి చంద్ర బాను ,తహసీల్దార్ నాగ భవాని , ఎంపీడీవో రవీందర్రావు , కోయగూడెం మాజీ సర్పంచ్ పూనెం ఉమా, సీఐ తాటిపాముల సురేశ్ , ఎస్సై శ్రీకాంత్ అధికారులు,మండల అధ్యక్షులు దేవానాయక్, నాయకులు ఈది గణేష్,మంగిలాల్,సర్దార్,రవి,బండ్ల రజినీ,బండ్ల శ్రీనివాసరావు,లక్కినేని శ్యామ్,మురళీ,జాల మురళీ,ఉదయ్,అశోక్,హనుమంతు, బన్సీ లాల్, కోటి,విజయ్,మూడు గణేష్,నాగేశ్వరావు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఒక్కటే పేదల ప్రభుత్వం.. ఇందిరమ్మ పాలనతోనే వెలుగులు..

**ఇల్లందు, జనరల్ 26, ప్రభాతవార్త:** దేశంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పేదల పక్షమని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని పూబల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆదివారం 4 సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంతోనే ఈ దేశానికి వెలుగులు నిండాయని అన్నారు. సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదకు అందే వరకు ప్రభుత్వం విశ్రమించ బోదన్నారు. గత పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంతో ప్రజలంతా ఏకమై తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి న్యాయం చేయాలని దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. గరీబీ హఠావో నినాదంతో దివంగత నేత ఇందిరమ్మ పెద్ద ఎత్తున పేదలను ఆదుకున్నదని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా రాష్ట్రంలోని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ పథకాలు నిరంతరం కొనసాగుతాయన్న విషయాన్ని ప్రజలు గమనంలో ఉంచుకోవాలని కోరారు. అధికారులు ప్రకటించిన జాబితాలో తమ పేర్లు లేవని ఆందోళన చెందొద్దని భరోసా ఇచ్చారు. అనంతరం 344 మంది రైతులకు రైతు భరోసా, 9 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 86 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 45 మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్, తహసిల్దార్ కోట రవికుమార్, పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా

**గుండాల, ప్రభాతవార్త:** గుండాల మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుండాల, ఆళ్లపల్లి మండలాల తహసిల్దారులు ఇమ్మానుయేల్, శకుంతల, ఎంపీడీవో సత్యనారాయణ, శ్రీను, గుండాల ఎస్సై రాజమౌళి, ఆళ్లపల్లి ఎస్సై రతీష్, కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా గుండాల, అల్లపల్లి వైద్యాధికారులు మనీష్ రెడ్డి, సంఘమిత్ర వైద్యశాలలో పతాకావిష్కరణ చేశారు. ఎంఈఓ పార్వతి, శాంతారావు, అసిస్టెంట్ పశు వైద్యాధికారి కిరణ్, రమేష్, గుండాల, ఆళ్లపల్లి



రేంజర్ నరసింహారావు, కిరణ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నరసయ్య, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ గోగ్గల రామయ్య వారి వారి కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తోర్తి జాన్..



**ఇల్లందు, జనవరి 26, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో పనిచేస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అర్థశాస్త్ర అధ్యాపకులు తోర్తి జాన్ కు జిల్లా కలెక్టర్ జతిన్ వి పాటిల్ అవార్డు అందించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులను పంపిణీ చేశారు. ఆగస్టు 2016 సంవత్సరం నుండి నేటి వరకు చేసినటువంటి సామాజిక కార్యక్రమాలకు గాను జాన్ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. 2018లో రొంపేడులో, 2019 లో హనుమంతలపాడులో, 2020లో మోదుగుల గూడెం, బొజ్జాయిగూడెంలో చేసినటువంటి ఎయిడ్స్ ర్యాలీలు, ఇంకుడు గుంతల నిర్మాణం, వృద్ధులకు టాయిలెట్స్ నిర్మాణం, మర్రిగుడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో టాయిలెట్లు నిర్మాణం చేయడం జరిగింది. అదేవిధంగా డ్రగ్స్ కార్యక్రమాలు, యాంటీ ర్యాగింగ్ కార్యక్రమాలు, వనం మహోత్సవం, క్లీన్ అండ్ గ్రీన్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జాన్ కు అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పి చంద్రభాను, ఇంటర్మీడియట్ డిఐఈఓ వెంకటేశ్వరరావు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్షిద్, కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వరరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ తహసీల్దారుగా కోట రవి..



**ఇల్లందు, జనవరి 26, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఇల్లందు తహసిల్దార్ కోట రవికుమార్ ఉత్తమ తహసిల్దార్ అవార్డును అందుకున్నారు. 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులను పంపిణీ చేశారు. అవార్డు అందుకున్న తహసిల్దార్ రవికుమార్ కు పట్టణ పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాఫ్రంట్ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ..

**ఇల్లందు, జనవరి 26, ప్రభాతవార్త:** ఖమ్మంలో ఫిబ్రవరి 2న, జరిగే తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా 4వ, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కొత్త బస్టాండ్ సెంటర్లో ఆ సంఘ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతన సంజీవరావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకొని పాలకవర్గాలు కొనసాగిస్తున్న ధమనకాండకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రజాస్వామిక శక్తులతో కలిసి పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లేలా కృషి చేస్తామన్నారు. అందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ సాధించడం ప్రజల తక్షణ అవసరంగా భావించి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, బుద్ధి జీవులు ముందుకు రావాలని కోరారు. మహాసభలకు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎట్టి ప్రశాంత్, రామటంకి అశోక్, లక్ష్మీనారాయణ, పుష్పరాజ్, చంద్రయ్య, ముత్యం తదితరులు ఉన్నారు.

# దమ్మపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు

### పలుచోట్ల పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త*

76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని పలు



ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, తదితర కూడలిల వద్ద జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో, ఎంపిడిఓ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వాణి, పోలీస్ స్టేషన్‌లో, ఐసిడిఎస్ కార్యాలయంలో, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, గాంధీబొమ్మ సెంటర్‌లో, ఎటిడబ్ల్యూఓ కార్యాలయంలో ఎటిడబ్ల్యూఓ, భగత్‌సింగ్ సెంటర్‌లో, పశువైద్యశాలలో, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ కె లక్ష్మి, ఉన్నత పాఠశాలలో, సొసైటీ కార్యాలయంలో, కోపరేటివ్ బ్యాంక్‌ల వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా



జరిగాయి. అనంతరం పలువురు వక్తలు గణతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత, జాతీయ పతాక ఔన్నత్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ:** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు



జారె ఆదినారాయణ ఆదివారం మండలంలో పలుచోట్ల జరిగిన గణతంత్ర్య దినోత్స వేడుకల్లో పాల్గొన్నారు. మండలంలోని మొద్దులగూడెం ఎన్‌టిఆర్ సర్కిల్‌లో, గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జారె పాల్గొని జెండా వందనం నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు దేశ ప్రజలందరికి ఎంతో ప్రత్యేకమైన రోజని, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు స్మరించుకుంటూ వారి ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతీ ఒక్కరం నడవాలన్నారు.

**నాచారంలో విద్యార్థులకు నగదు బహుమతి** మండల పరిధిలోని నాచారం హైస్కూల్‌లో



76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈక్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించినందుకు, బాసర ట్రిబుల్ ఐటి సీటు సాధించిన డి సుభాష్‌కుమార్‌కు, 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఎల్లిన రాఘవరావ, ఎల్లిన మురళిలు మాట్లాడుతూ ఎల్లిన సీడ్స్ ద్వారా 10వ తరగతిలో 10పిజిఎ సాధించిన వారికి ప్రతీ ఏడాది రూ.10వేల నగదు బహుమతి, పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.5వేలు, క్రీడాకారులకు టిషర్ట్స్ మా సంస్థ ద్వారా ప్రతీ ఏడాది అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాద్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో అలరించిన సాంస్కృతిక నృత్యాలు

*దమ్మపేట రూరల్, , ప్రభాతవార్త :*

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని ప్రధాన ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా జరిపారు. ముందుగా జాతీయ పతాక అవిష్కరణ జరిపిన అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులచే విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ , అనంతరం గ్రామ పెద్దలచేత ఆటల పాటల పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం జరిపారు. పట్టణంలో జై భారత్, దేశ భక్తి నినాధాలతో త్రివర్ణ పతాకాన్ని ధరించి ర్యాలీ జరిపారు. గీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిది వెంకటరత్నం విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులలో దాగి ఉన్న వివిధ రకాల కళా సృజనాత్మకతను ప్రోత్సహించాలని, విద్యార్థులకు విద్యతో పాటుగా డాన్స్‌లు, స్వయం రక్షణ, ఆటలు, పాటలు వంటి రంగాలలో నైపుణ్యతను పెంచేవిధంగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు.



ఆధునిక పోటీ ప్రపంచంలో కేవలం విద్య ఒక్కటే విద్యార్థులకు అందిస్తే సరైన ఫలితాలను పొందలేరని, వాటితో పాటుగా వ్యక్తిగత టాలెంట్ లలో కూడా ప్రావీణ్యత పొందాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు.

**గణతంత్ర వేడుకల్లో స్వచ్ఛ భారత్**

రాజ్యాంగం భారతీయులకు కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటుగా భాద్యతలను కూడా అందించిందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను మాత్రమే పోరాటాల ద్వారా సాధించుకుంటున్నారే తప్ప , ప్రాథమిక భాద్యతలను విస్మరిస్తున్నారని సెయింట్ మేరిస్ ఇంగ్లీష్ మీడియం ఫాదర్ తల్లిదండ్రులకు సూచించారు. గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న



విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి గ్రామ పరిసర ప్రాంతాల పరిశుభ్రత పై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృంధంతో కలిసి చేయి చేయి కలుపుతూ స్థానిక పాఠశాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ కనీస భాద్యతను పాటించాలని తల్లిదండ్రులకు సూచించారు. పరిసరాలు బాగుంటేనే ఆరోగ్యాలు బాగుంటాయని వారానికోసారి ప్రతి వీధిలో ఆప్రాంత నివాసులు ఐక్యంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

## పాఠశాలకు పేరు బోర్డు బహుకరణ

*దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 26 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పేరు బోర్డును సీనియర్ పాత్రికేయులు నవతెలంగాణ రిపోర్టర్ చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి వారి తల్లిదండ్రులు స్వర్గీయ చామర్తి పుండరీకాక్ష శాస్త్రి, వెంకటరమణమ్మ దంపతుల జ్ఞాపకార్థం పేరు బోర్డును బహుకరించారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే పురస్కరించుకొని పాఠశాల పేరు బోర్డును గొట్టిపర్తి నందం జానకమ్మ దంపతులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ప్రారంభించారు. అనంతరం జరిగిన జెండా ఆవిష్కరణ, విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో సాయి ప్రసాద్ శాస్త్రి పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు



దమ్మపేట ప్రెస్ క్లబ్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పాకనాటి శ్రీను పాఠశాల సిబ్బంది, మీడియా మిత్రులు పిట్టల రాంబాబు, అక్కం సత్యనారాయణ, తోట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## రెపరెపలాడిన త్రివర్ణపతాకం



*అశ్వారావుపేట టౌన్/ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త*

అశ్వారావుపేట మండలంలో 76వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద, వివిధ సంఘాలు, పలు కూడలిల వద్ద ఆదివారం త్రివర్ణపతాకం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, స్థానిక హైస్కూల్‌లో, ప్రభుత్వ బాలుర పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో, అశ్వారావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయం, పేరాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో, పోలీస్



స్టేషన్‌లో సిఐ కరుణాకర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రవీంద్ర, పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద, గాంధీబొమ్మ సెంటర్‌లో, వ్యవసాయ కళాశాల వద్ద, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద, అటవీశాఖ రేంజ్ కార్యాలయం వద్ద, ఉద్యానశాఖ వద్ద, రవాణా శాఖ తనిఖీ కేంద్రం వద్ద, ప్రెస్‌క్లబ్ కార్యాలయం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండలంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు కూడలిలో జెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా బాధ్యులు జెండా ఆవిష్కరణలు చేసి గణతంత్ర్యదినోత్సవ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పట్టణంలోని పలు జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు కవచ్ కిట్‌లు

*దమ్మపేట, జనవరి 26 ప్రభాతవార్త:*



కొత్తగూడెంలో ఆదివారం జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దమ్మపేట గీత కార్మిక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. దమ్మపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జి పానుగంటి లక్ష్మణ్‌గౌడ్, సభ్యులు మిడత లక్ష్మినారాయణ, గొల్లపల్లి ఆదినారాయణ, కాసగాని సూరిబాబు, పానుగంటి వెంకటేశ్వరరావు, బొమ్మగాని లక్ష్మినారాయణ, పరా చెన్నారావు, బైగాని సర్వేశ్వరరావు, గొల్లపల్లి ప్రసాద్, బైగాని రాంబాబు, కొనకళ్ళ గంగాధర్‌రావు, పానుగంటి దుర్గారావు, కొనకళ్ళ చెన్నారావు, కొనకళ్ళ మహేష్‌లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లను అందుకున్నారు. స్టాల్ వద్ద ఉన్న కల్లుగీత కార్మిక సహకార సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. అక్టోబర్ 19న కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్‌లో జరిగిన కిట్‌ల పంపిణీ కార్యక్రమంలో కల్లుగీత వృత్తిదారులు గీసే కల్లు నుండి తాటిబెల్లం తయారు చేసే పరిశ్రమ జిల్లాలో ఏర్పాటు చేయాలనే కోరిక తనకు ఉందని ఈ సందర్భంగా మరొకసారి తెలిపారు. ఇదిలా ఉండగా కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లపై శిక్షణ పంపిణీ సభ్యులను తీసుకురావడంలో సహకరించిన లక్ష్మణ్‌గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, బిసి వెల్ఫేర్ జిల్లా అధికారిణి ఇందిర, సీనియర్ అసిస్టెంట్‌లు అట్టం లక్ష్మణరావు, పాయం నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్స వేడుకలు

*వైరా, జనవరి26,ప్రభాతవార్త:*

వైరా మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్రాహ్మణపల్లిలో శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలకు ప్రాధమిక హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిందని, మన దేశం ప్రజాస్వామ్యం సమానత్వం సౌభ్రాతృత్వం వంటి విలువలకు నిలయమని, ఈ విలువలను కాపాడుకుందాం అని, భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను గౌరవిస్తూ మన దేశాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. వైరా మున్సిపాల్





కార్యాలయంలో వైరా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో , తహశీల్దార్ కార్యాలయంలో, ఆర్యవైశ్య వాసవి కళ్యాణ మండపంలో, వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో, వైరా గాంధిచౌక్‌లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బొర్రా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కౌన్సిలర్లు మాదినేని సునీత, ఏదునూరి పద్మజ, దారెల్లి కోటయ్య, దారెల్లి పవిత్రకుమారి,



బానోతు లక్ష్మీబాయి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మున్సిపాల్ కమీషనర్ వేణు, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, వర్తక సంఘుం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా పత్రికా విలేకరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజలందరికి 76వ గణతంత్ర వేడుకలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా శ్రీపార్వతిపరమేశ్వరుల కళ్యాణం

*వైరా, జనవరి26,ప్రభాతవార్త:*

వైరాలోని శ్రీసత్యసాయి వేద పాఠశాల నందు శ్రీసనాతన భాగవత భక్త సమాజం సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన దేవత కళ్యాణ మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. కళ్యాణ మహోత్సవంలో మూడో రోజు శ్రీపార్వతిపరమేశ్వరుల కళ్యాణం వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. మూడు రోజులు కార్యక్రమాల్లో వేద పారాయణాలు త్యాగరాజు కీర్తనలు గోపూజలు సంగీత కచేరి హరికథలు నిర్వహించారు. మూడు రోజుల దేవత కళ్యాణ మహోత్సవాల్లో దాదాపు వెయ్యి మంది దంపతులచే కళ్యాణం నిర్వహించారు. వేద పండితులు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. శివ కళ్యాణంలో పండితులు తెలుపుతూ పవిత్రమైన పార్వతి కళ్యాణాన్ని భక్తితో చేసిన వాళ్ళకి అనేక శుభాలు కలుగుతాయని పుత్రులు లేని వాళ్ళకి



సుగుణవంతులైన పుత్రులు జన్మిస్తారని పెళ్లి కాని స్త్రీ పురుషులకు అన్యోన్యమైన అనుకూలమైన సహచరులు లభిస్తారని లోకకళ్యాణం చేసిన వారికి ఉత్తమ సంతానంతో వాళ్ళ వంశం అభివృద్ధి జరుగుతుందని ఇందులో సందేహం లేదని అన్నారు. శివకళ్యాణం చివరి రోజున స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండితుల వేద వచనాలతో భక్తులు పులకించిపోయారని అన్నారు. లోక కళ్యాణం కోసం దేవతామూర్తుల



కళ్యాణాలు నిర్వహించడం శుభప్రదం అని అన్నారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్, ప్రోగ్రాం కన్వీనర్ జంద్యాల గౌరీనాధ్ శాస్త్రి, సిహెచ్.శేషసత్యకుమార్, ఆర్‌జె.రత్నాకర్, కరెడ్ల సూర్యనారాయణ, భూక్యా వెంకన్న, శ్రీరామ అచ్యుత్, సింధు,, ప్రసిద్ధి, కన్నెదారి హనుమాయమ్మ, సమన్వయ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తండాలో నాలుగు పథకాల అమలు

*కారేపల్లి, జనవరి26 ప్రభాతవార్త*

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం చేకూర్చడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యమని సంవత్సర కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని సింగరేణి సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న



ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలకు సంబంధించిన సందేశాన్ని ప్రజలకు వినిపించారు. గ్రామపంచాయతీ పరిధిలోని రైతు భరోసా పథకం 91 మంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు 43 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 30 మంది, 39 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాన్ని అందజేశారు. మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ 91 మంది రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, వారికి జమ కానున్న నగదును చదివి వినిపించారు. 43 మంది రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాను సింగరేణి ఆర్ఐ నరసింహారావు తెలిపారు. 30 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల వివరాలను ఉపాధి హామీ ఈసీ సుధీర్ వెల్లడించారు. 39 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను మండల ఎంపీడీవో జి సురేందర్ చదివారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పథకాల అమలకు మరొక ముందడుగు పడిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పది సంవత్సరాలలో లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారన్నారు. నేడు ఒక్క సంవత్సరంలోనే రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి అనేక పథకాలతో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డు జారీ మాటే లేదని నేడు రేషన్ కార్డు జారీ చేయడంతో పాటు అతి త్వరలోనే రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రణాళిక ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ గా ఉంటాయని, ఎవరు అధైర్య పడద్దన్నారు. ఆర్థికంగా ప్రజలను బలోపేతం చేయడం, ఇతలకు పెట్టుబడి సహాయం కార్యక్రమాలు చేపట్టిందని, దిదారులు పొందిన లబ్ధిని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఉంచుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సంపత్ కుమార్, పెస కమిటీ కార్యదర్శి, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దారావత్ వినోద్, ముత్యాల సురేష్, రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, పంచాయతీ కార్యదర్శి హరి, ఇతర మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



*వైరా, జనవరి26,ప్రభాతవార్త:*

ారతదేశ గణతంత్ర 76వ దినోత్సవం సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, వైరా మండల కాంగ్రెస్ పార్టీ కారఆనయలయం నందు అదేవిధంగా బ్రాహ్మణపల్లి అగ్రహారం నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్రి దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటామని, ప్రతి సంవత్సరం జనవరి26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతామని, 1950 జనవరి26న భారత ప్రభుత్వ చట్టానికి 1935 బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, బొర్రా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పొదిలి హరినాధ్, మచ్చా బుజ్జి, రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉ చిత కంటి వైద్యశిబిరం

*వైరా, జనవరి26,ప్రభాతవార్త:*



గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో రాయన్నపేట గ్రామం నందు లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారిచే ఉచిత క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును గ్రామ పెద్దలు కర్నాటి రామకోటేశ్వరరావు, స్వాతి దంపతులు ప్రారంభించారు. ఈ క్యాంపుకు సుమారు 120 మంది పేషెంట్స్‌కు స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందులో 25 నుంచి 30 మందికి కేట్రాక్ట్‌ఉందని గుర్తించి వారికి లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఆపరేషన్ చేస్తామని కంటి ఆసుపనరతి నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిచంద్ర, కె.గోపి, నాగేశ్వరరావు, చిన్నా, మధు, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*కారేపల్లి: 26 ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సంపత్ కుమార్, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి సురేందర్ సర్కిల్ కార్యాలయం నందు సిఐ తిరుపతిరెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ రాజారాం విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ జయరాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సురేష్ , సొసైటీ కార్యాలయంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ మాదారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ పేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు కార్యదర్శి కార్యదర్శి పవన్ కుమార్ మువ్వన్నెల జెండాలను ఎగురవేసి, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, మిగతా కార్యాలయాలలో అధికారులు ,మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు పాఠశాలలలో విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ వికాస ,కబడ్డీ పోటీలు నిర్వహించి ,విజేతలకు బహుమతులు అందజేశారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు



*సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త*

భారతగణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రయోగాత్మకంగా ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించటం గతంలో ఎన్నడు లేదని దీన్ని రాష్ట్ర ప్రజ లు అదృష్టంగా భావించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఈరోజు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ప్రారంభించటంలో కొత్తూరు గ్రామాన్ని ఎంపిక చేసుకొని పై నాలుగు పథకాలు ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకి ఇచ్చి ప్రారంభించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఎన్నికల ముందు చేసిన వాగ్దానాల్లో భాగంగా ప్రతి పథకాన్ని దశలవారీగా ప్రభుత్వం అమలు చేస్తుందని దానిలో భాగంగానే ఈరోజు పై పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే ప్రారంభించడం జరిగిందని ఉన్నారు. మొదట విడతగా అందించిన ఈ పథకాల్లో అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే రాకపోయినప్పటికీ ఆందోళన పడవద్దని మరలా వాళ్ళు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది అని అన్నారు. అర్హులైనపేదలకు ఈ సంక్షేమ పథకాల అందించటానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని గ్రామాల్లోని ఉన్న నిరుపేదలైన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద సూచించారు.. గత పాలకులు చేసిన అప్పులు వల్ల ప్రభుత్వంపై ఎంతో ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం అన్ని దశల వారీగా అమలు చేసి తీరుతున్నామని ప్రతిపక్షాలు స్వాగతించా లే తప్ప విమర్శించడం పద్ధతి కాదని ఈ సందర్భంగా వారికి ఆమె హితువు పలికారు. మొదట విడతలో ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలైన వారు ఒంటరి మహిళలకు మొదట ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. పై సంక్షేమ పథకాలు ప్రారంభించే ముందు కొత్తూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి టీవీ స్క్రీన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నాలుగు పథకాలు గురించి ప్రసంగించగా అధికారులు ప్రజలు వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు తాసిల్దార్ యోగేశ్వరరావు ఏవో శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి కౌన్సిలర్స్ కంటే నాగలక్ష్మి మందుపాటి పద్మావతి జ్యోతి దూదిపాల రాంబాబు గ్రాండ్ మోలాలి డిసిసిబి డైరెక్టర్ చలగొండ్ల కృష్ణయ్య సొసైటీ ఉపాధ్యక్షుడు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దొడ్డ శ్రీనివాసరావు ఎండి కమల్ పాషా పింగళి శామ్యూల్ అధికారులు అన అధికారులు హాజరైన వారిలో ఉన్నారు

## రెడ్డిగూడెం గ్రామాభివృద్ధికి కృషిచేస్తా: ఎమ్మెల్యే

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*

నియోజకవర్గంలో పేదలకు 20 వేల గృహాలు మంజూరుకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని కొడవటిమెట్ట గ్రామంలో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రెండు వేల గృహాలు మంజూరు చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుండగా ఈ ఏడాదికే నియోజకవర్గంలో 5 వేల గృహాల చొప్పున 20 వేల గృహాల మంజూరుకు ప్రణాళిక సిద్దం చేస్తున్నామని ,ఇళ్ళ మంజూరు కోసం గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం పూర్తిగా ఉంటుందని తెలిపారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు సంపాదించుకున్నారు తప్పా అభివృద్ధి చేయలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివాహ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి, తహశీల్దార్ ఏ. వనజ, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఆర్ఐలు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, ఎస్సై బి. కొండలరావు, ఏపిడి వెంకటపతిరాజు, నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, పైడిపల్లి రవి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మర్సకట్ల బాబూరావు, గోవిందు శ్రీను, జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయప్రతిష్ట కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి ఏడవ వీధిలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘ మయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లా చేతుల మీదుగా ఆలయ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి దొడ్డ శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున్ శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ (ఇండియన్ గ్యాస్) కోశాధికారి రాగాల రమేష్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



*వేంసూర్,జనవరి 26 ప్రభాతవార్త.*

ేంసూరు మండలం లోని చిన్న మల్లెల గ్రామం లో 260125 ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డ్ లు,రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ప్రారంభించి, లబ్ధిదారులకు పత్రాలు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేంద్ర గౌడ్, స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో ఎంఏ రాజు,ఎంపీడీఓ నాగేశ్వరరావు,ఏపీఎం,ఏవో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,వేంసూరు మండలం పార్టీ అధ్యక్షులు,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా,యూత్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగి కి ఫస్ట్ ప్రైజ్



*సత్తుపల్లి జనవరి 26 ప్రభాతవార్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ సర్వే మజ్దూర్గా విధులు నిర్వహిస్తున్న యనమల రాముకు కొత్తగూడెం ఏరియా పరిధిలో నిర్వహించిన ఎస్సే రైటింగ్ లో ఫస్ట్ ప్రైజ్ సాధించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇటీవల కొత్తగూడెం ఏరియా పరిధిలో దేశాల శ్రేయస్సుకోసం సమగ్రత సంస్కృతి అనే అంశంపై నిర్వహించిన ఎస్సే రైటింగ్ లో కొత్తగూడెం ఏరియా స్థాయిలోనే యనమల రాము మొదటి స్థాయిలో నిలిచారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా రుద్రంపూర్ ప్రగతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు చేతుల మీదుగా యనమల రాము బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా రాముని పలువురు సింగరేణి ఉద్యోగులు అభినందించారు.






### సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*



తల్లాడ మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏ. వనజ, ఎంపిడిఓ కార్యాలయంలో యం.చంద్రమౌళి, స్టేషన్ వద్ద బి. కొండలరావు, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉమ, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఎండి.తాజుద్దీన్, హైస్కూల్లో నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద రాయల ప్రసాద్, కెఎస్ఎం వద్ద కోటగిర ప్రవీణ్, యూనివర్శల్ వద్ద టికె. ప్రసన్నన్, రింగ్‌రోడ్ వద్ద కాపా సుధాకర్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల భారతి విద్యార్థులు వేషధారణతో శకటాన్ని ముందుంచి, బ్యాండ్ మేళాలతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ ఈఓ కృష్ణారావు, గిర్దావర్లు యం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, సీనియర్ అసిస్టెంట్ సాధిఖ్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలల చిన్నారి చేత దేశభక్తిని చాటించిన తల్లిదండ్రులు

*తల్లాడ, జనవరి 26, ప్రభాతవార్త*



90 రోజుల చిన్నారి చేతుల్లో జాతీయజెండాను పెట్టి దేశభక్తిని చాటేలా తల్లిదండ్రులు చాటుకున్నారు. తల్లాడకు చెందిన మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనుమడు శేఖర్‌రెడ్డి చేతిలో జెండా పెట్టగా చేయి ఊపడంతో తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## దేశ సౌభ్రాతృత్వం చాటిన గణతంత్ర వేడుకలు



*సత్తుపల్లి జనవరి 26 ప్రభాత వార్త*

సత్తుపల్లి మండలం బి గంగారంలోని సాయిస్ఫూర్తి డి.ఎ.వి స్కూల్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే శీర్షికతో వివిధ రాష్ట్రాల సంప్రదాయ పండుగలను శకటాలుగా ప్రదర్శించారు, స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కూల్ హౌస్ టీమ్స్ ల తోటి మార్చ్ ఫాస్ట్ ను నిర్వహించా రు. వివిధ రాష్ట్రాల నృత్య రీతులను ఒక ప్రత్యేక నృత్య రూపకంగా ప్రదర్శించారు. భారతదేశ విశిష్టతను గురించి లఘు నాటిక, ఏకపాత్రాభినయం, ఉపన్యాసాలు, వివిధ నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాయి స్ఫూర్తి చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి సత్తుపల్లి జూనియర్ కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపల్ పాటిబండ వెంకటరమణ రావు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ శేష రత్న కుమారి ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ రవికుమార్ లు ప్రసంగించారు. పాఠశాల హెడ్ మాస్టారు తణుకు శేష సాయి శ్రీ, తో పాటు ఇటీవల ద్వారకా తిరుమలలో జరిగిన నేషనల్ లెవెల్ డాన్స్ ఫెస్టివల్ లో నృత్య కేళిక అవార్డ్ సాధించిన తోటచెర్ల సై బ్రహ్మణి ని, ఖమ్మం లో జరిగిన ఉడాన్ స్పోర్ట్స్ ఫెస్ట్ 2025చేస్ కాంపిటేషన్ లో ప్రథమ బహుమతి సాధించిన జంగం అనురాగ్ ప్రకాష్ ను, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో కార్యక్రమానికి విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త):*
76వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం నేలకొండపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, కార్యాలయాల వద్ద అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల తహశీల్దార్ బి.మాణిక్యరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో యం.యర్రయ్య, సబ్‌ట్రెజరీ కార్యాలయం వద్ద ఎస్‌టివో షేక్.అబ్దుల్ హఫీజ్, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సిఐ కే.జగన్నాదరావు, నేలకొండపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద మేనేజర్ ఇందు,




పోలీసు స్టేషన్ వద్ద స్థానిక ఎస్సై పి.సంతోష్, వాసవి భవన్ వద్ద అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, పైనంపల్లి, చెన్నారం, నాచేపల్లి, నేలకొండపల్లి, బోదులబండ గ్రామాలలోని సహకార సంఘాల కార్యాలయాల వద్ద ఆయా సంఘాల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, వందనపు నాగేశ్వరరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, అనంతు కాశయ్య జాతీయ జండాలను ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, స్థానిక పిహెచ్‌సి నందు, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద, గౌతమీ జూనియర్ కళాశాల, గౌతమ్ హైస్కూల్, స్థానిక గ్రంథాలయం నందు జాతీయ జండాలను ఎగురవేసారు. అంతేకాక, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, ఎస్‌బిహెచ్, టిజిబి, ఆంధ్ర బ్యాంక్‌ల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసారు. అంతేకాక, రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి గ్రామాలలోని ప్రభుత్వ బాలురు, బాలికల వసతిగృహాల వద్ద ఆయా హాస్టళ్ళ సంక్షేమాధికారులు జాతీయ పతాకాలను ఎగుర వేసారు. అనంతరం, మిఠాయిలు పంపిణీ చేసారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

*నేలకొండపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త):*
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం కొంగర గ్రామం నందు ఆయన ప్రారంభించారు. ఆయా సంక్షేమ



పథకాలను లబ్దిదారులకు ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, మండల ఏవో యం.రాధ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, కొడాలి గోవిందరావు, రావెళ్ళ కృష్ణారావు, కడియాల నరేష్, కొర్లకుంట నాగేశ్వరరావు, ఆరెకట్ల గురవయ్య, చిట్టూరి అచ్చయ్య, ఎనికె జానకిరామయ్య, ధరావత్ బాలాజీ, ముత్తాల రామకృష్ణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, మాగి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమఫలాలు అందించడమే లక్ష్యం

**పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన ధర్మతండా**

*కూసుమంచి, (ప్రభాతవార్త) :*
అర్హత ఉంటే తప్పక సంక్షేమ ఫలాలు ప్రతిఒక్కరికీ అందుతాయని మండల ప్రత్యేకాధికారిణి శ్రీలత అన్నారు. ఆదివారం కూసుమంచి మండలంలోని ధర్మతండా గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా మండలానికి ఓ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుంది. అందులో భాగంగా కూసుమంచి మండలంలో ధర్మతండా ఎంపికైందని తెలిపారు. ఈ గ్రామంలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు అర్హులకు పైలట్ ప్రాజెక్టుగా ఎన్నికైన గ్రామాలలో అర్హత పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రేషన్‌కార్డుల జాబితా విడుదలకు తహసీల్దార్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఏపీవో, రైతుభరోసాకు వ్యవసాయ అధికారి, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపీడీవో నోడల్ ఆఫీసర్లుగా అర్హులను గుర్తించి, వారికి అర్హత పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులకు సంబంధించి



తహసీల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ ధర్మతండా గ్రామంలో పాత రేషన్‌కార్డులు కాక ప్రస్తుతం చేర్పింపులు, కొత్తవి మొత్తం 26 నూతన రేషన్‌కార్డులు మంజూరైనట్లు తెలిపారు. వారందరికి అర్హత కాపీలు అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి ఏపీవో అప్పారావు మాట్లాడుతూ మొత్తం 53మంది అర్హులను గుర్తించామని వారందరికీ అర్హత పత్రాలు అందజేశారు. సోమవారం వీరందరికీ మొదటి విడుతగా రూ.6వేలు అకౌంట్లలో జమ అవుతాయని తెలిపారు. రైతుభరోసాకు సంబంధించి వ్యవసాయ అధికారిణి వాణి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 275మంది రైతులు, 434 ఎకరాలు సాగుచేసే భూమి ఉందని, ప్రస్తుతం 12దరఖాస్తులు అందాయని వీరంతా అర్హులుగా గుర్తించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 57మంది అర్హులను గుర్తించామని మొదటి విడుతగా 26మందిని అతిపేదలుగా గుర్తించామని, రెండవ విడుతలో 31మందికి ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. అనంతరం వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ గత పాలకులు 10ఏండ్లు నిర్లక్ష్యం చేయబట్టే నేటి ఇందిరమ్మ ప్రభుత్వంపై భారం పడిందని అన్నారు. ప్రతిగ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులకు తగిన సమాధానం చెప్పాలని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గానికి రానున్న నాలుగేండ్లలో మంచి భవిష్యత్ ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీలత, తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏవో రామదుగు వాణి, ఎంపీవో రాంచందర్‌రావు, ఎస్సై నాగరాజు, గ్రామ ప్రత్యేకాధికారి అఖిల్, గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు, పాలేరు సెక్రటరీ హరీష్, జీళ్లచెరువు కార్యదర్శి రాజేష్, కేశవాపురం కార్యదర్శి ప్రసాద్, ధర్మతండా కార్యదర్శి జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొక్క ఉపేందర్, భూక్యా భోంగా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సురభినాయక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జరగాల్సిందే..

*కూసుమంచి, జనవరి 26 (ప్రభాతవార్త) :*
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాల్సిందేనని అఖిలపక్ష నాయకులు అన్నారు. శనివారం కూసుమంచి మండలకేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో దళిత, బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సంఘీభావ రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు అన్నారు. కొమ్ము ప్రసాద్ మాట్లాడుతూ 30సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మానవ వ్యవహారాలను గుర్తించి మందకృష్ణమాదిగకుదేశంలో నాల్గవ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ ప్రకటించడం హర్షణీయమన్నారు. ఎన్నో పోరాటాలు చేసి పట్టువదలని విక్రమార్కుడులా ఎస్సీ వర్గీకరణకోసం పాటుపడుతున్నారని అన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## దానియేలుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

*నేలకొండపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త):*



ఖమ్మం నగరం నందు జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి ఫారెస్టు ఎఫ్ఎస్‌వో దానియేలుకు ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అందచేసారు. తనకు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల అవార్డు గ్రహీత దానియేలు ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. బీట్ ఆఫీసర్ స్థాయి నుంచి పదోన్నతితో నేలకొండపల్లి ఎఫ్ఎస్‌వోగా బాధ్యతలు చేపట్టిన దానియేలు అటవీ చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించటమే కాక, జంతువులను, చెట్లను కాపాడటంలో కూడా విశేషంగా కృషి చేసారు. ఫారెస్టు ఎఫ్ఎస్‌వో దానియేలుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం పట్ల సహచర ఫారెస్టు ఉద్యోగులు, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులకు ప్లేట్లు వితరణ..



*కూసుమంచి, జనవరి 26 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అదే పాఠశాల పూర్వ విద్యార్థి పెండ్ర అంజయ్య తన సొంత నిధులతో గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం వదలకుండా విద్యను అభ్యసించాలని కోరారు. అప్పుడే వారి చదువుకు సార్థకత ఏర్పడుతుందని అన్నారు. అందుకు తాను తప్పక సహకరిస్తానని తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.3016లు అందిస్తానని, అలాగే మండలంలో ప్రథమస్థానంలో మార్కులు సాధించిన విద్యార్థికి రూ.5016లు అందిస్తానని ప్రకటించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ఎం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొండా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండా సత్యం, బెజవాడ శ్రీకాంత్, గ్రామస్తులు అంబాల నర్సయ్య, లింగయ్య, రాంగోపాల్, కత్తి ఉపేందర్, రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా అంబరాన్నంటిన గణతంత్రవేడుకలు



*కూసుమంచి, జనవరి 26 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండలవ్యాప్తంగా 76వ గణతంత్రదినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఏపీఎం, పాలేరు నవోదయ, జిల్లాపరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వ్యవసాయశాఖ కార్యాలయం, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల కార్యాలయాల భవనాల వద్ద జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో జరిగిన వేడుకలలో తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగధనుల ఫలితంగా నేడు మనం రాజ్యాంగ ఫలాలు పొందుతున్నామని తెలిపారు. వారి సేవలు చిరస్మరణీయం అని

# ప్రజలకు అన్ని హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారు...

- ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలి
- నేటి నుంచి నాలుగు సంక్షేమ పథకాలు అమలుకు శ్రీకారం
- రాజీవ్ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు మెరుగైన వైద్యం
- 273 మంది రైతు కుటుంబాలకు 13 కోట్ల 60 లక్షలు ఆర్థిక సహాయం
- వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు నిరంతర విద్యుత్
- 860 పాఠశాలల్లో రూ.25.38 కోట్లతో మౌళిక సదుపాయాలు
- కొత్తగూడెం ప్రగతి మైదానంలో గణతంత్ర వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

కొత్తగూడెం జనవరి 26 – ప్రభాతవార్త: స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసి రాజ్యాంగ ముసాయిదా కమిటి చైర్మన్‌గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఎన్నుకున్నారని, డ్రాఫ్టింగ్ కమిటి రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల ప్రత్యేక గౌరవ వందనం స్వీకరించారు. రాజ్యాంగంలో ప్రజలకు అన్ని హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారని, బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామన్నారు. రాజ్యాంగ రచనలో పాల్గొన్న మహనీయులందరికీ పేరుపేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు. ప్రజా సేవకులుగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న మన ఉద్యోగ జీవన ప్రయాణం ఫలప్రదం కావాలని, మన సేవా కాలం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. దేశ భక్తుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ శుభతరుణంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి మీకు తెలియచేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నానన్నారు.

**– నాలుగు సంక్షేమ పథకాలు అమలుకు శ్రీకారం:..**

పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించాం. క్షేత్రస్థాయి విచారణ అనంతరం 21 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో ప్రజల సమక్షంలో పూర్తివివరాలతో గ్రామసభలు నిర్వహించి, ఇట్టి పథకాలకు జాబితాల్లో పేర్లు లేని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. సంక్షేమ పథకాలు అమలు చేయడం అనేది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామసభల్లోను, ప్రజాపాలన సహాయ కేంద్రాల్లోను దరఖాస్తులు తీసుకుంటున్నాం. వచ్చిన ప్రతి ధరఖాస్తునుజవాబుదారీ తనంగా రిజిష్టర్లలో నమోదు చేయడం జరిగింది.

**– మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం...**

మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడినుండిఎక్కడికైనా ఎలాంటి ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణం అమలు లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు కోటి 83 లక్షల మంది మహిళల కు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగింది.

**– రాజీవ్ ఆరోగ్య శ్రీ :**

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజలకు మెరుగైన కార్పోరేట్ వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు 5997 మందికి ఈ పథకం ద్వారా వైద్య సేవలు కు గాను 13 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చు అయింది. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా లక్షా 16 వేల 256 మందికి పరీక్షలు నిర్వహించి ఆరోగ్య శిబిరాలు ద్వార జిల్లాలో 3,896 క్యాంపులు నిర్వహించి ఒక లక్షా 63 వేల 824 మందికి వైద్యసేవలు అందించడం జరిగింది. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా 26,016 మంది మహిళలను పరీక్షించడం జరిగింది.

**– వ్యవసాయశాఖ:**

రైతును రాజును చేయాలన్న సంకల్పంతో దేశ చరిత్రలో తొలిసారిగా రెండు లక్షల రూపాయల వరకు రైతన్నలను రుణ మాఫీ అమలు చేయడం జరిగింది. జిల్లాలో రెండు లక్షలు రుణం పొందిన 61 వేల 790 మంది రైతులకు 437 కోట్ల 94 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది. ప్రభుత్వమే వార్షిక ప్రీమియం చెల్లిస్తూ రైతు బీమా అమలు అవుతుంది. ఒక లక్షా 8 వేల 223 మంది రైతులకు రైతుబీమా మంజూరు అయింది. 273 మంది రైతు కుటుంబాలకు 13 కోట్ల 60 లక్షలు ఆర్థిక సహాయం అందింది. 23 రైతువేదికల్లో ప్రతి మంగళవారం రైతునేస్తం కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధునిక పంటలసాగుపై అవగాహన కల్పిస్తున్నాం.

– ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ:

తెలంగాణ రాష్ట్రంలోనే ఆయిల్ ఫామ్, కోకో సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోమన జిల్లా ఉన్నది. జిల్లాలో 68 వేల 521 ఎకరాలలో ఆయిల్ ఫామ్, 657 ఎకరాలలో అంతర్ పంటగా కో కో సాగు లో ఉన్నది. బిందు సేద్య పథకం కింద ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ మరియు ఇతర రైతులకు 90 శాతం, ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సేద్య పరికరాలపై రాయితీని అందించడం జరిగింది.

**– గృహజ్యోతి :**

వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. జిల్లాలో 3 వేల 79 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. రెండు వందల లోపు విద్యుత్తు 1 వినియోగిస్తున్న ఒక లక్షా, 70 వేల 635 మంది వినియోగదారులకు 53 కోట్ల 34 లక్షల రూపాయలు ప్రభుత్వమే చెల్లిస్తున్నది. 250 లోపు యూనిట్లు వినియోగించిన 751 మంది నాయి బ్రాహ్మణులకు, లాండరీ, ధోబీ ఘాట్ 2218 మంది వినియోగదారులకు 2 కోట్ల 41 లక్షల రూపాయలు ప్రభుత్వమే విద్యుత్తు చార్జీలు చెల్లిస్తున్నది.మహాలక్ష్మీ పథకం నిరుపేద కుటుంబాలకు వరం. ఈ పథకం ద్వారా అర్హులైన ఒక లక్షా, 47 వేల 161 మంది లబ్దిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇస్తూ, ఇప్పటి వరకు 4 లక్షల 18 వేల 509 సిలెండర్లు సరఫరా చేయడం జరిగింది.

**– పౌర సరఫరాల శాఖ :**

జిల్లాలో చౌకధరల దుకాణాల ద్వారా 8 లక్షల 38 వేల 399 కార్డుదారులకు లబ్దిచేకూరుతుంది. 233 సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు ప్రతి నెలా 77139 మందికి 1634 పాఠశాలలకు మధ్యాహ్న భోజన సౌకర్యానికి 146 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. 160 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా 17 వేల 706 మంది రైతుల నుండి ఒక లక్షా 12 వేల 720 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 261.09 కోట్లు చెల్లించాం. జిల్లా లో సన్న రకం వరి ధాన్యం 91 వేల 670 టన్నులకు గాను 14 కోట్ల 18 లక్షలు బోనస్ చెల్లించడం జరిగింది.

– మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ

జిల్లాలో 2060 అంగన్వాడీ కేంద్రాలు ద్వారాపౌష్టికాహార పథకం క్రింద 31 వేల 268 మంది పిల్లలకు బాలామృతంతో పాటు ప్రీ స్కూలు విద్యను అందిస్తున్నాం. 6 వేల 92 మంది గర్భిణీలకు, 6 వేల 989 మంది బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆపరేషన్ స్మైల్ ద్వారా 13 మందిని, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 33 మంది బాలలను గుర్తించి విముక్తి కల్పించాం. దివ్యాంగులకు సంక్షేమం కొరకు స్వయం ఉపాధి పథకం కింద 30 యూనిట్లకు గాను 52 లక్షల 50 వేలు అందించడం

**– విద్యాశాఖ :**

860 పాఠశాలల్లో 25 కోట్ల 38 లక్షల రూపాయలతో మౌళిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టాము. ఆకాంక్షిత జిల్లాల పథకంలో భాగంగా కోటి రూపాయల వ్యయంతో 165 ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగిస్తున్నాం. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.గిరిజన సంక్షేమ శాఖం గిరిజన విద్య సంక్షేమం కోసం. 306 గిరిజన ఆశ్రమ, ప్రాథమిక, వసతి గృహాల్లో 24345 మంది విద్యార్థులు విద్యాభ్యసిస్తున్నారు, జిల్లాలో విద్యార్థులకు పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ విభాగంలో ఒక కోటి 25 లక్షల 02 వేల 289 రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ప్రీ మెట్రిక్ విభాగంలో 2 కోట్ల 26 లక్షల 80 వేలను మంజూరు చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులకు నైపుణ్యం పెంపుదల కొరకు ఉపాధ్యాయులతో ఉద్దీపకం వర్క్ బుక్ తయారుచేసి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా బోధన చేయడంజరుగుతుంది.వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ జిల్లాలో 12 బాలుర, 5 బాలికల ప్రీ మెట్రిక్ వసతి వసతిగృహాల ఎనిర్వహించ బడుతున్నాయి. ఇందులో 1376 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాం. 10 పోస్ట్ మెట్రిక్ కళాశాలల వసతిగృహాల్లో 69 6 విద్యార్థిని, విద్యార్థులకు వసతి కల్పించాం. ఈ విద్యా సంవత్సరంలో ఆర్ టి ఎఫ్ ద్వారా 2 కోట్ల 95 లక్షలు, ఎంటిఎఫ్ ద్వారా 14 కోట్ల 85 లక్షల 17 వేలు, అలాగే ఈబిసి విద్యార్థులకు ఒక కోటి 72 లక్షల 69 వేల రూపాయలు ఉపకార వేతనాలు చెల్లించడం జరిగింది. 288 మంది గీత కార్మికులకు భద్రతా కిట్స్ పంపిణీ చేశాం. ప్రభుత్వం విడుదల చేసిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందిస్తున్నాం.ఎస్సీ అభివృద్ధి శాఖ 22 ప్రీ మెట్రిక్ వసతిగృహాల్లో 1155 మంది బాలురు, 569 మంది బాలికలు, 9 పోస్టుమెట్రిక్ వసతిగృహాల్లో 442 మంది బాలురు, 389 మంది బాలికలకు వసతి కల్పించాం. 7 కోట్ల 7లక్షల 50 వేల రూపాయలు ఫీజు రీఎంబర్స్మెంట్, కోటి 38 లక్ష 53 వేల రూపాయలు ఉపకార వేతనాలు చెల్లించాం. 5 నుండి 8తరగతుల బాలురకు వేయి రూపాయలు బాలికలకు ఒక వేయి 500 రూపాయలు చెల్లిస్తున్నాం. ఇప్పటి వరకు నాలుగు లక్షల 14 వేల రూపాయలు చెల్లించాం. 9, 10 తరగతుల విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన ద్వారా ఒక్కొక్కరికి 3 వేలు చొప్పున ఇప్పటి వరకు 4లక్షల 47 వేలు చెల్లించాం. బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద 378 మంది విద్యార్థులకు ఒక కోటి 24 లక్షల 88 వేలు మంజూరు చేశాం. కులాంతర వివాహాలు చేసుకున్న 4 జంటలకు 10 లక్షలు మంజూరు చేశాం. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ముగ్గురికి 51 లక్షలు మంజూరు చేశాం.

**– మైనార్టీ సంక్షేమ శాఖ :**

మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో 6 గురుకుల పాఠశాలలు, 6 గురుకుల కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేపడుతున్నాము. ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి ఒక లక్షా 25 వేలు ఖర్చు చేయబడుతుంది. 21 వేల 137 మంది విద్యార్థులకు ఇప్పటివరకు 24 కోట్ల 67 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. షాది ముబారక్ క్రింద 794 మందికి 8 కోట్ల 38 లక్షలు మంజూరు చేయడం జరిగింది, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పేద ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగింది.

**– కామన్ డైట్ చార్జీలు పెంపకం :**

విద్యార్థులు రాష్ట్ర సంపద. వారికి నాణ్యమైన విద్యతో పాటు మౌలికసదుపాయాలుకల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించి, పేద విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకే రకమైన పౌష్టిక ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచారు. దీంతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో ఒకేసారి కామన్ మెనూ విజయవంతంగా ప్రారంభమైంది.

– పరిశ్రమల శాఖ...

టిజి ఐపాస్ ద్వారా 18 యూనిట్లుకు అనుమతులు జారీ చేయడం జరిగింది. ఇట్టి యూనిట్లువ్యయం 65 కోట్లు కాగా 186 మందికి ఉపాధి కల్పన జరుగుతుంది. టీ ప్రైడ్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఈ సంవత్సరం 177 యూనిట్లకు గాను 9 కోట్ల 59 లక్షల 21 వేల రూపాయలు సబ్సిడీ మంజూరు చేసి 399 మంది యువతకు ఉపాధి అవకాశాలు సులభతరం చేయడానికి డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగింది. ఇది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను, అలాగే సంస్థలకు నైపుణ్యాలున్న అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. పీఎం విశ్వకర్మ పథకం క్రింద 289 మందికి 2 కోట్ల 88 లక్షల 50 వేలు మంజూరు చేయడం జరిగింది.

**– జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ...**

ఈ ఆర్థిక సంవత్సరానికి 52 లక్షల 2 వేలు పని రోజులు కల్పన లక్ష్యం కాగా ఇప్పటివరకు 45 లక్షల 53 వేల పని రోజులు పూర్తి చేసి, ఇప్పటి వరకు కూలీలకు 105 కోట్ల 43 లక్షలు, మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 34 కోట్ల 67 లక్షలు ఖర్చు చేయడం జరిగింది వనమహోత్సవంలో 65 లక్షల 74 వేల మొక్కలు నాటడం లక్ష్యం కాగా 69 లక్షల 27 వేల మొక్కలు నాటి, జిల్లాలోని 481 పంచాయతీ నర్సరీల్లో 59 లక్షల మొక్కల పెంపకం చేపట్టాం. ఒక వేయి 484 నూతన మరుగుదొడ్లు, మండలాల్లో 14 సామూహిక మరుగుదొడ్లు నిర్మాణాలు చేపట్టాం. మైక్రో ఎంటర్ప్రైజెస్ ద్వారా 7 వేల 351 మందికి పాడి పశువుల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల పెంపకం, మిల్క్ పార్లర్లు మరియు క్యాంటీన్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయడం జరిగింది. 8 మండలాల్లో 18 మంది మహిళా గ్రూప్ సభ్యులకు ఒక్కొక్కరికి 50,000 చొప్పున బ్యాంక్ రుణ సహాయం ద్వారా పుట్టగొడుగుల పెంపకం ప్రారంభించడం జరిగింది. చేయూత పింఛన్ లో భాగంగా ఒక లక్షా 17 వేల 102 మందికి నెలకు 26 కోట్ల 40 లక్షలు చెల్లించడం జరుగుతుంది. బ్యాంక్ లింకేజీ క్రింద 4360 గ్రూపులకు 344 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 2024-25 గాను స్వయం సహాయక మహిళా సంఘాలకు 211 కోట్ల 80 లక్షల స్త్రీ నిధి ఋణాలు మంజూరు చేయబడినవి.

**– మహిళాశక్తి...**

జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో 3,521 సంఘాలు, 140 పేద ప్రాంత సమాఖ్యలు నాలుగు పట్టణ సమాఖ్యలు ఉన్నాయి. 2024 25 సంవత్సరానికి గాను పట్టణ పేదల స్వయం సహాయక సంఘాల ఏర్పాటులో 170 శాతం ప్రగతి సాధించడం జరిగింది. బ్యాంక్ లింకేజ్ క్రింద 56.82 కోట్ల రూపాయలను 417 సంఘాలకు మంజూరు చేయడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, సంఘ వ్యాపారాలు మరియు వ్యక్తిగత వ్యాపారాల నిమిత్తం 2 కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో 28 యూనిట్లు అదేవిధంగా సూక్ష్మ ఋణ వ్యాపారాలకు ఏడు కోట్ల వ్యయంతో 322 యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయడం జరిగింది. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పీఎం స్వానిధి పథకం లో భాగంగా 19 వేల 337 మందిని గుర్తించి మూడు విడతలలో 32 కోట్ల 96 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది.

**– ఇందిరమ్మ ఆత్మీయ భరోసా...**

2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధిహామి పథకం పనులకుహాజరైన భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబానికి సంవత్సరానికి 12 వేలు అందించేందుకు గ్రామసభల తో అమలుచేసే ప్రక్రియ మొదలు అయింది. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న గౌరవ ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు ఈ సందర్భంగా కలెక్టర్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.



# పతాకావిష్కరణకు భేదాలు తెలియని వైనం

దమ్మపేట రూరల్, జనవరి 26, ప్రభాతవార్త

: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసే జాతీయ పతాకావిష్కరణకు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేసే జాతీయ పతాకావిష్కరణకు పూర్తిగా ఉన్న వ్యత్యాసం తెలియని పరిస్థితి ఎదురవడం, అదీకూడా చదవులమ్మ గుడిలో జరగడం శోచనీయం. దేశభవిష్యత్ గ్రామాలలో ఉంటుందనేది ఎంతవాస్తవమో, విద్యార్దుల భవిష్యత్ పాఠశాల తరగతి గదుల్లో నిర్ణయించబడుతుందనేది కూడా అంతే వాస్తవమని చెప్పుకుంటాం. అటువంటి క్రమంలో విద్యార్దులకు విద్యాబుద్దులతో పాటుగా వివిద అంశాలలో చక్కటి ప్రావీణ్యం , చరిత్ర, వీరగాధలు, పాఠ్యాంశాలలో పొందుపరచని అనేక అంశాలను విద్యార్ధి దశలో ఉన్న విద్యార్దులకు నేర్పించాల్సిన కనీస ఆవశ్యకత ఉపాధ్యాయుల పై ఉంటుంది. ఈ విషయానికి వస్తే భారతదేశానికి స్వాతంత్రం రావడం, రాజ్యాంగం ఏర్పడటం వంటి ప్రదాన చారిత్రక విషయాలను కూడా విద్యార్దులకు భోధించాల్సిన సదరు శాఖ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జేసే జాతీయ పతాకావిష్కరణకు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే పతాకావిష్కరణకు వ్యత్యాసం లేకుండా పోయింది. 76 వ భారత గణతంత్ర వేడుకల్లో మండలంలోని ఓ ప్రధాన పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ ఎలా చేయాలో తెలియని విషమయ పరిస్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారంటే హాస్యాస్పదంగా అక్కడి గ్రామస్థులను అనుమానాలకు గురయ్యేలా చేసింది. వందేమాతరం గీతాలాపన తరువాత జెండావిష్కరణ చేసేందుకు వచ్చిన ఉపాధ్యాయులు పావుగంట సేపు విస్మయంలో ఉన్నారు. పతాకావిష్కరణ లో త్రివర్ణ పతాకాన్ని క్రిందనుండి పైకి త్రాడు సహాయంతో పంపించి అక్కడ ఆవిష్కరించారు. వాస్తవానికి జెండా కర్రకు ముందుగానే పై భాగంలో త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణకు సిద్దంగా ఉంచాలనే కనీస విషయం కూడా ఉపాధ్యాయ బృందానికి తెలియకపోవడమో లేక నిర్లక్ష్యమో అర్ధంగాని పరిస్థితి. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఏవిధంగానైతే జాతీయ జెండావిష్కరణ చేస్తారో, అదే మాదిరిగా గణతంత్ర వేడుకలకు కూడా చేయడం, తృటిలో మార్పు చేసుకోవడం చూస్తే విద్యార్దులకు ఏ మేరకు విద్యాబుద్దులు నేర్పడంలో కృతకృత్యులవుతున్నారో అర్ధం చేసుకోవచ్చునని తెలుస్తుంది కదా అంటున్నారు గ్రామస్థులు.

# దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్టు చేయాలి

## - పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తే పోలీస్‌స్టేషన్ ముట్టడిస్తాం

మణుగూరు, ప్రభాతవార్త, :




పజాసంక్షేమ పథకాలు అమలుచేయడం చేతకాక కాంగ్రెస్‌పార్టీ గుండాలు బీఆర్ఎస్‌పార్టీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని, చెంద్రుగొండ మండలం బెండాలపాడులో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలపై దాడులకు పాల్పడ్డారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మండిపడ్డారు. ఆయన ఆదివారం మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రుగొండ మండలం బెండాలపాడులో కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తే పోలీస్‌స్టేషను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నోరుతెరిస్తే అన్ని అబద్దాలే, రైతుభరోసా మార్చి 31కి వాయిదావేయడం ప్రజలను దగా చేసినట్లేనన్నారు. ఆరు గ్యారెంటీలు అమలుచేయడం చేతకాకపోతే ప్రజలకు బహిరంగంగా క్షమాపనలు చెప్పి చెంపలు వేసుకోవాలన్నారు. [illegible] అమలుచేసేవరకు కాంగ్రెస్‌ను వదిలేదేలేదన్నారు. త్వరలో పెద్దఎత్తున జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రేవంత్‌రెడ్డి మాటలు తుపాకీ రామున్ని మించిపోయాయని, ఛీ అని ప్రజలు ఎన్ని తిట్టినా మార్పు రావడం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టండని ఆయన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, టేకులపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు లక్కినేని సురేందర్‌రావు పాల్గొన్నారు.

# 27న కమీషనరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బోనకల్. ప్రభాతవార్త,




,డిసెంబర్ 29న పరీక్ష నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫిమేల్ నోటిఫికేషన్ ఎంహెచ్ ఎస్సార్ బి నెం. 2/2023 కు అదనంగా పోస్టులు పెంచి నియమాంకాన్ని చేపట్టాలని సెకండ్ ఏఎన్ఎంలు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 27న కమీషనరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు సెకండ్ ఏఎన్ఎం లకు పిలుపునిచ్చారు. కమిషనరేట్ ఎదుట ధర్నాకు సంబంధించిన వినతి పత్రాన్ని బోనకల్ మండల పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ కు సెకండ్ ఏఎన్ఎంలతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు, యూపీఎస్సీ ఏఎన్ఎంలు, ఆర్బిఎస్కే ఏఎన్ఎంలు ఎన్నో కష్ట నష్టాలను వచ్చి తక్కువ జీతానికి పనిచేశారని ఆయన గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రజానీకాన్ని కాపాడటానికి ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన విషయాన్ని ప్రభుత్వం ప్రజలు మరువకూడదన్నారు. 2008 తర్వాత 2018 మరలా 2023 సంవత్సరాలలో ఏఎన్ఎంల నోటిఫికేషన్ విడుదల చేశారని మరో నోటిఫికేషన్ లో వచ్చే సమయానికి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలు నోటిఫికేషన్ లో ఉద్యోగానికి వయసు రీత్యా అనర్హత కు గురవుతారన్నారు. కనుక ప్రభుత్వం స్పందించి 2023లో విడుదల చేసిన నోటిఫికేషన్ నెంబర్.2/2023 కు అదనంగా పోస్టులు పెంచి నీ మంకలను చేపట్టాలన్నారు . వయస్సు రీత్యా అర్హతలేని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు పదిలక్షల లైఫ్ టైం గ్రాటిట్యూ తో పాటు హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ లను ప్రభుత్వం కల్పించాలని, పరీక్ష రాసిన తర్వాత కూడా ఉద్యోగం రానటువంటి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు, సెకండ్ ఏఎన్ఎం లకు 100 గ్రాస్ శాలరీని అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు యంగల ఆనందరావు, తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తమ్మారపు జయమ్మ, బంధం శివరాణి, బంధం కృష్ణవేణి, తోటపల్లి విజయరత్నం, బలబద్రపు వెంకటరమణ, పొదిళ్ల వాణి, ఈసీఐఎన్ సిహెచ్ తిరుపతమ్మ, మండల నాయకులు ఆకిన పవన్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి బీరువా, కుర్చీల వితరణ.

కారేపల్లి, జనవరి 26, ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి తోటకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూర పిచ్చయ్య కుమారుడు స్వర్గీయ తోటకూరి సురేష్ జ్ఞాపకార్థం ఏడు వేల రూపాయల విలువగల ఇనుప బీరువాను, అదే గ్రామానికి చెందిన స్వర్గీయ కుసుమ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కుసుమ నాగరాజు పది కుర్చీలను గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష కు పంచాయతీ కార్యాలయాలకు వితరణగా ఆదివారం అందజేశారు. బీరువా కుర్చీలు గ్రామపంచాయతీ కార్యాలయానికి వితరణగా ఇచ్చినందుకు వారికి పంచాయతీ కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య కల్పన, గుడిపూడి రామారావు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు నూకల నాగేశ్వరరావు, ఎస్.కె పాషా, భూక్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో తెదేపా కు పూర్వ వైభవం తీసుకు వద్దాం

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



మధిర జనవరి 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు పటిష్టమైన రీతిలో కలిసికట్టుగా కృషి చేద్దామని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది తెలంగాణలోనే అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత న్యాయం కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్కే దక్కుతుందని అన్నారు. 17 ఏళ్ల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పరోక్షంగా మద్దతుగా నిలిచినామని, రానున్న కాలంలో తెలంగాణలో పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసి తిరిగి పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా అధినాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఉన్నదని ఇదంతా కార్యకర్తల కృషియని ఆయన పేర్కొన్నారు. ఇదే బలంతో ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన కూటమి ప్రజల మద్దతు తిరిగి ప్రభుత్వాన్ని చేపట్టి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మల్లాది హనుమంతరావు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాం, కనగాల సాంబశివరావు, చెరుకూరు రాజేశ్వరరావు, దేవ భక్తుని సీతారాం ప్రసాద్, మాదల నరసింహారావు గంద్ర నరసింహారావు, నెల్లూరు రవి, మల్లాది హనుమంతరావు, గడ్డం రమేష్ మాదల రామారావు, గో మందుల సామేలు, మార్నిడి పుల్లారావు లతో పాటు పలువురు పాల్గొన్నారు

## అధికారులకు ప్రశంస పత్రాలు..

చింతకాని.

చింతకాని మండలంలో అతి తక్కువ కాలంలో అత్యున్నతమైన సేవలు అందించి ప్రజలు మనలను పొందిన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఎంపీడీవో కార్యాలయంలో యుడిసిగా పని చేస్తున్న వేణుగోపాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఈ సి హుస్సేన్ కి జిల్లా ఉత్తమ సేవ అధికారులుగా గుర్తించి వారికి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. 76వ గణతంత్ర వేడుకల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2025 సంవత్సరానికి ఉత్తమ వైద్య అధికారి డాక్టర్ అల్తాఫ్, యు డి సి వేణుగోపాల్, హుస్సేన్, ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ ఈ అవార్డును అందుకోవటానికి నాకు సహకరించిన వైద్యశాల సిబ్బంది అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం....

. చింతకాని జనవరి 26 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యా సంస్థలు ప్రైవేట్ విద్యా సంస్థలు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ [illegible] అనంతరాజు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామయ్య, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై షేక్ నాగుల్ మీరా, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో మానస పతాక ఆవిష్కరణలు చేశారు. . అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలు కళాశాలలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో స్థానిక అధికారులు యాజమాన్యం ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.



# బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్,
# సోలార్ విద్యుత్ సింగరేణి ముందంజ

**- సింగరేణి ఆధ్వర్యం లో ప్రకాశం స్టేడియం నందు 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సీఎండీ బలరాం**

*కొత్తగూడెం, జనవరి 26 - ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం



స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్ పిసి సిబ్బంది, స్కౌట్స్, కలర్ పార్టీ ముఖ్య



అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సీఎండీ ఎగరవేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయములో డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్



ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ...భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో మేధావులైన రాజ్యాంగ పరిషత్ సభ్యులంతా కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని అందించి మన భవిష్యత్ కు పటిష్టమైన పునాదిని వేశారని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముందుగా మనకు గొప్ప రాజ్యాంగాన్ని ప్రసాదించిన స్ఫూర్తిప్రదాతలందరికీ మనందరి తరఫున ఘనమైన నివాళులు అర్పిస్తున్నానని అన్నారు. కీలక రంగాలకు ఇంధన వనరు అయిన విద్యుత్ ను నిరంతరాయం గా అందించడానికి కావాల్సిన బొగ్గును నిర్విరామంగా అందిస్తూ దేశ అభివృద్ధిలో మనం అందరం కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నామన్నారు. మనం ఏటా ఉత్పత్తి చేస్తున్న బొగ్గుతో మన రాష్ట్రంతోపాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, కర్ణాటక,



మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అలాగే 2 వేల చిన్న, మధ్యతరహా పరిశ్రమలైన సిమెంట్, స్పాంజ్ ఐరన్, పేపర్, సెరామిక్స్ ఎరువుల వంటి కర్మాగారాల అవసరాలను తీర్చగలుగుతున్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా మరో 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు రాష్ట్రంలోని



మల్లన్న సాగర్, లోయర్ మానేర్ డ్యామ్ తదితర జలాశయాల్లో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు. రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. అదే సమయంలో మంచిర్యాల జిల్లా జైపూర్ లోని




సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్, తెలంగాణ జెన్ కో ఆధ్వర్యంలో రామగుండంబీ పవర్ హౌజ్ ప్రాంతంలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా



మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు కోసం కార్యాచరణ రూపొందించాం. ఇందులో భాగంగా మేడిపల్లి ఓసీ ఉపరితల గని ప్రాంతంలో 500 మెగావాట్ల ప్లాంట్, ఇల్లందు జేకే ఓసీ ప్రాంతంలో 100 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మరో ఆనందకరమైన విషయాన్ని మీతో పంచుకోదలిచాను. మనం 9 ఏళ్లుగా నిరీక్షిస్తున్న ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ఈ ఏడాది నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించబోతున్నామన్నారు.

సింగరేణి ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని బీమా రంగంలోనే విప్లవాత్మక చర్యగా ప్రతీ ఒక్క ఉద్యోగి కోసం ప్రభుత్వరంగ బ్యాంక్లైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ల ద్వారా కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడం మీ



అందరికీ తెలిసిందేనన్నారు. ఇటీవలే ఇంకో అడుగు ముందుకేసి బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా సింగరేణి ఉద్యోగుల కోసం 1.25 కోట్ల రూపాయల ఉచిత ప్రమాద బీమా ఒప్పందాన్ని చేసుకున్నాం. అలాగే సింగరేణిలో పనిచేస్తున్న



ఒప్పంద కార్మికులకు ఇప్పటి వరకు 30 లక్షల రూపాయల ప్రమాద బీమా సదుపాయం ఉండగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ తో మాట్లాడి 40 లక్షల రూపాయల ప్రమాద బీమా సదుపాయం తీసుకున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఉద్యోగుల కుటుంబాలకు కల్పించేందుకు చర్యలు పొరుగు సేవల సిబ్బంది




కుటుంబాలకు బీమా ద్వారా ఆర్థిక ధీమా కల్పించిన మొదటి సంస్థ మనదే అని గర్వంగా ప్రకటిస్తున్నానన్నారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి పి) పా జి.వేంకటేశ్వర రెడ్డి, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి. లక్ష్మీపతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్ పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండేందుకే సహకార సంఘాల విస్తర ణ

### రైతులు తమ రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి

*కారేపల్లి జనవరి 26 ప్రభాతవార్త*

రైతులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా సహకార సంఘాల విస్తరణ తో రైతులకు అనేక సేవలు అందుబాటులోకి రానున్నాయని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లి సొసైటీ ముువ్వన్నెల జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ సేవల విస్తరణ కోసం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనలతో కారేపల్లి సహకార సంఘాన్ని నాల్గు సంఘాలుగా పునర్విభజన కానుందన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపటం జరిగిందన్నారు. కారేపల్లి మండలంలో కారేపల్లి తో పాటు అదనంగా సీతారాంపురం, మాణిక్యారం, గేటుకారేపల్లి సొసైటీలు ఏర్పడనున్నాయని తెలిపారు. సంఘాల విస్తరణ తో రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో కి వస్తాయని, రుణ పరపతి పెరుగుతుందన్నారు. కారేపల్లి సంఘం ద్వారా రైతులకు నిత్యం ఎరువులు కొరత లేకుండా అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. గతేడాది సంఘం పరపతి పరపతేతర వ్యాపారం రూ. 20 కోట్లు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 4వ విడుత రుణమాఫీ లో సంఘంలోని 149 రైతులకు రూ. 67 లక్షలుమాఫీ వచ్చిందని ఆ పైకాన్ని రైతుల రుణ ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. మాఫీ పొంది తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు తిరిగి రుణాలు ఇవ్వడం చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తో కారేపల్లి సొసైటీ ఎఫ్.పీ.వో సేవలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని ద్వారా రైతుల భాగస్వామ్యం తో రైతు ఉత్పత్తులు కొనుగోలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ రుణాలు సకాలంలో రెన్యూవల్ చేసుకోవడం ద్వారా వడ్డీ రాయితీ తో పాటు మరింత రుణ పరపతి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ జిల్లా నాయకులు బానోత్ రామ్మూర్తి, పెద్దబోయిన ఉమాశంకర్, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాసరావు, ఇల్లంగి పాపమ్మ, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, రైతులు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయి

### -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



*ములకలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అర్హులైన పేద ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకోవడం జరిగిందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని చాపరాలపల్లి గ్రామ పంచాయతీలో మండల ప్రత్యేక అధికారి రమేష్ అధ్యక్షతన ప్రభుత్వం అందించే నాలుగు సంక్షేమ పథకాలు అయిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పట్టాలు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ అర్హులైన ప్రతీ పేద



కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఇంకా ఎవరైనా అర్హులై ఉండి దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ రేవతి, ఎంపిఓ లక్ష్మయ్య, ఎఓ అరుణ్బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి, ఇందిరమ్మ కమిటి సభ్యులు నల్లమోతు ప్రమీల, శ్రీదేవి, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 50 అడుగుల ఏసుక్రీస్తు స్వరూపం ఏర్పాటుకు శంకుస్థాపన

*కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త*

కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలో ఆదివారం 50 అడుగుల ఎత్తు దివ్య కారుణ్య ఏసుక్రీస్తుని ముఖద్వారంపై ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని లిటిల్ ఫ్లవర్ చర్చ్ ఫాదర్ సురేష్ జోష్, ఫాదర్ విజయ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్రావు, లక్కినేని రమేష్, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామేపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త):** కామేపల్లిలో 76వ,గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి విశిష్టతను వివరించి స్వీట్లు పంపిణీచేశారు.తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్దార్ సిహెచ్ సుధాకర్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడీవో జి.రవీందర్,పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి.సాయికుమార్,రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి,పిహెచ్‌సిలో డాక్టర్ నెల్లూరి చందన,గ్రంథాలయంలో గ్రంథ



పాలకురాలు ఎస్.లలితకుమారి,పంచాయితీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ తారాదేవి,హరినవాడ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,గోపాలపురం పాఠశాలలో హెచ్ఎం ఎం.లక్ష్మయ్య,ఆర్‌కెపురం పాఠశాలలో హెచ్ఎం రత్నకిరణ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్,హైస్కూల్‌లో హెచ్ఎం.ఏ.శైల,స్వామి వివేకానందా సెంటర్‌లో బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు,ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద అజ్మీర శంకర్,కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు,రాజీవ్‌గాంధీ,మహాత్మా గాంధీ,ఇందిరాగాంధీ సెంటర్‌లలో ఎన్నమాల సుశీల,భూక్యా సీతారాములు,దీవెల రంగయ్య పతాకాలను ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో ఎంపిపి పి.ప్రభాకర్‌రెడ్డి,డిటి రఫీ,మండల పరిషత్ సూపరిండెంట్ టి.నరేందర్,ఆర్ఐలు సక్రు నాయక్,విజయ,ఏపివో అద్దంకి శ్రీరాణి,ఎపిఎం కందుకూరి శ్యామ్‌కుమార్,అంతోటి అచ్చయ్య,అజ్మీరా రాజునాయక్,అజ్మీర అర్జున్,అజ్మీర శివ,రాయల లక్ష్మయ్య,కొర్రా రాములు,గండు సాగర్,కాంట్రాక్టర్ రామళ్ల రామ్మూర్తి,గండమాల చందర్‌రావు,అజ్మీర కుమార్,గ్రామ పెద్దలు కొమ్మినేని భద్రయ్య,కోటగిరి రాము,మోసం యుగంధర్,కన్నమాల వెంకన్న,చిప్పలపల్లి పుల్లయ్య,చిప్పలపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా హెచ్ఎం శైల ఆధ్వర్యంలో నిర్వహించారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ,ఎం.రమణ,శేషయ్య తదితరులు పాల్గొన్నారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కూడా రిపబ్లిక్‌డే వేడుకలను పండుగ వాతావరణంలోనిర్వహించారు.హెచ్ఎం రమేష్.వార్డెన్ నెహ్రు లు వివిధ పోటీలల్లో గెలుపొందిన బాలికలకు బహుమతులను అందజేశారు.

# దేశభక్తిని చాటి చెప్పిన విద్యార్థులు



మండల కేంద్రమైన కామేపల్లిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశభక్తిని చాటి చెప్పారు. గీతాంజలి విద్యాలయం కరస్పాండెంట్ అమిరినేని దయానంద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు 76వ,జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారీ త్రివర్ణ పతాకంతో గ్రామ పురవీధుల్లో మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.దేశ నాయకుల వేషధారణలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.త్రివర్ణ పతాకం జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి గీతాలు ఆలపిస్తూ ర్యాలీలో పాలుపంచుకున్నారు.విద్యార్థుల వేషధారణలో ముఖ్యంగా దేశభక్తిని చాటిచెప్పే రీతిలో చేసిన విన్యాసాలు అందరినీ ఎంతగానో అలరించాయి.గీతాంజలి విద్యాలయం కరస్పాండెంట్ దయానంద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను గ్రామస్తులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు కోటగిరి రాము,కొమ్మినేని భద్రయ్య, దీవెల రంగయ్య, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్‌లు అభినందించి వారి ప్రతిభను, దేశభక్తిని కొనియాడారు.

# ఘనంగా ఎమ్మెల్యే పెళ్లిరోజు వేడుకలు

**కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త**



సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పెళ్లి రోజు వేడుకలను ఆదివారం కల్లూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

**కామేపల్లి, జనవరి 26 (ప్రభాతవార్త):** కామేపల్లి రైతు వేదికలో సోమవారం ఉదయం 10గంటలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా కళ్యాణలక్ష్మీ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం తెలిపారు.అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రజా పాలనలో మరో ముందడుగు



**కామేపల్లి,జనవరి 26 (ప్రభాతవార్త):** ప్రజా పాలన ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎవి మధుసూదన్, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడపోతు గోపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్ అన్నారు.కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో 4 సంక్షేమ పథకాలకు వారు లాంఛనంగా ఆదివారం శ్రీకారం చుట్టారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.



అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ.... ప్రగతి పథం సకల జనహితం అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.తారాదేవి, ఎంపీపీ పి.ప్రభాకర్‌రెడ్డి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సక్రు నాయక్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి వసంత, మండల పరిషత్ సూపరింటెండెంట్ టి.నరేందర్, ఏపీఎం కందుకూరి శ్యామ్‌కుమార్, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, ఈజీఎస్, పంచాయితీ, రెవిన్యూ సిబ్బంది, లబ్దిదారులు, గ్రామస్తులు, వల్లభనేని అశోక్, గుగులోత్ గోపి నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్‌కుమార్, నాగండ్ల వెంకటేశ్వరరావు, రంగారావు, నూకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెనుబల్లి, జనవరి 26, ప్రభాతవార్త** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం పెనుబల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ముత్తగూడెం చెక్ పోస్టు వద్ద ఎంవిఐ విజయశాంతి, వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ ముత్తులింగం, ఎంపిడిఓ కార్యాలయంలో, తహాశీల్దార్ కార్యాలయంలో, విద్యాశాఖ, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ళల్లో, పలు కార్యాలయాల్లో, ఆసుపత్రులలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. కె. వెంకటేష్, ఎఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, లేడీ కానిస్టేబుళ్ళు, పోలీస్ సిబ్బంది, పిపిడిఓ అన్నపూర్ణ, తహాశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ కార్యాలయం, తహాశీల్దార్, ఇతర కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి, జనవరి 26, ప్రభాతవార్త** మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర నాలుగు పథకాలను ఆదివారం ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఆర్‌డిఓ రాజేందర్, స్పెషలాఫీసర్, తహాశీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కల్లూరు, జనవరి 26, ప్రభాతవార్త** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కల్లూరు మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై హరిత, ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో అంజిబాబు, బిసి వసతి గృహంలో రవీందర్, ఎస్టీ వసతి గృహంలో విజయ నిర్మల, పంచాయితీ కార్యాలయంలో ఈవో నాగేశ్వరరావు, ఎంపిడిఓ కార్యాలయంలో చంద్రశేఖర్, తహాశీల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, ఎంఈఓ కార్యాలయంలో నివేదిత, జూనియర్ కళాశాలలో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో భాగం నీరజా దేవి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఖాజీ మొహిద్దీన్, ఎన్ఎస్‌పి సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ, ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్మల జ్యోతి, గురుకుల కళాశాలలో కనకదుర్గ, విద్యుత్ శాఖ కార్యాలయంలో వెంకట్, రామిరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో నవ్యకాంత్, రమేష్, తబస్సుమ్, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు, పంచాయితీ అధికారులు జెండాలను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకు అవమానం..

చంద్రుగొండ ప్రభాతవార్త

అధికార పార్టీ అహంకారమా..... లేక. అధ్యక్షుడు నిరలక్ష్యమా.... మరి అది కూడా... అహం కారమా..... తెలియదు కానీ. సాక్షాత్తు గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను తలక్రిందులుగా ఎగరవేసి జెండాను ఆ గౌరవ పరిచి న ఆ పార్టీ అధ్యక్షుడిపై వార్త ప్రత్యేక కథనం ఆదివారం దేశమంతా 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు అందులో భాగంగానే మండలంలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మండలంలో ఆయా పార్టీ నాయకులు . వారి వారి పార్టీ దిమ్మల వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్నారు మండల కేంద్రం లో అది జాతీయ రహదారి చంద్రుగొండ ప్రధాన సెంటర్లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహము వద్ద అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు జెండాను ఎగరవేసే అందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు దీంతో మండలంలోని ఆ పార్టీ సీనియర్ నాయకులు అక్కడికి చేరుకొని ముందుగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జెండా ఎగరవేసే క్రమంలో ఆ పార్టీ అధ్యక్షుడు హడావుడి గా తానే జండా తాడును కట్టి ఎగరవేస్తున్న క్రమంలో జెండాను తల క్రిందులుగా ఎగరవేయడంతో అక్కడ ఉన్న వారు అంతా ఒక్కసారిగా బిత్తరపోయి జెండాను తల క్రిందులుగా ఎగర వేశారని అరవడంతో మళ్లీ వెంటనే క్రిందికి లాగే జెండాను సరిచేసి ఎగరవేసినారు దీంతో అక్కడే ఉన్న పలు పార్టీ నాయకులు అధికారం ఉంది అన్న అహంకారంతో జెండాను తల క్రిందులుగా ఎగరవేయడం చూస్తే ఆ పార్టీ నాయకులు ఎంత అహంకారంతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అంటూ .. ఇలాంటి వారికి అధ్యక్షుడు పదవి ఎలా ఇచ్చారు... ఆ పదవికి అతడు అర్హుడు కానే కాదు.. అంటూ వారితో పాటు పలువురు వాట్సప్ గ్రూపులో పెట్టిన పోస్టు వైరల్ అవుతున్నాయి ఇప్పటికైనా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే జాగ్రత్త పడకపోతే అధికార పార్టీ అబసా పాలు ఆ పార్టీ



మరోసారి కాకుండా చూసుకోవాలని మండలం ప్రజలతో పాటు పలు రాజకీయ నాయకులు హెచ్చరిస్తున్నారు చూడాలా మరి.. అధికార పార్టీనీ అబాసా పాలు చేసిన అధ్యక్షుడి పై చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాలి మరి. చర్యలు తీసుకుంటే జారే జాగ్రత్త పడుతున్నట్లు లేనట్లయితే వచ్చే ఎన్నికల్లో ఇలాంటి వారి వల్ల ఆ పార్టీ మరింత దిగజారే ప్రమాదం ఉంది అంటూ ఆ పార్టీ కొందరు సీనియర్ నాయకులు అనుకోవడం ఆ పార్ట్ టి నే నమ్ముకొని ఉన్న కొందరు నాయకులకు మింగుడు పడటం లేదు అంటూ విశ్వాసనీయ సమాచారం

# మాటల ప్రభుత్వం కాదు పథకాల ప్రభుత్వము :ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ ప్రభాతవార్త

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ అన్నారు చంద్రుగొండ మండలంలోని ఆదివారం బెండలపాడు గ్రామంలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఆహార భద్రత కార్డుల పథకాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను ఆయన వివరించారు అర్హుడైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందుతాయి అన్నారు ఎవరు అధైర్య పడొద్దు అన్ని వర్గాల ప్రజలకు అందేలా అధికారులు పనిచేయాలన్నారు కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేసినారు మొత్తం నాలుగు సంక్షేమ పథకాలు లబ్ధిదారులు గాను రైతు భరోసా 705..... ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 63...... కొత్త ఆహార భద్రత కార్డులు 144.... ఇందిరమ్మ ఇండ్లు 244.... మంజూరు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమాల్లోనే భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మండల ప్రత్యేక అధికారి సంజీవరావు తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ మండల కాంగ్రెస్ నాయకులు బొజ్జ నాయక్ యువ నాయకుడు బొ ్రసురేష్ నల్లమోతు రమ గోవిందరెడ్డి మండల వ్యవసాయ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ నాయకులు దాడి

## గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు

చంద్రుగొండ ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో పలువురికి తీవ్ర గాయాలైన ఘటన చంద్రుగొండ మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించి ప్రజా పాలనలో మంజూరైన నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి వెళ్లారు. సాయంత్రం సమయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ బెండలపాడు గ్రామపంచాయతీకి మేడ మోహన్ రావు చేరుకొని ఎంపీడీవోతో అర్హులైన కొందరికి పథకాలు రాలేదు అంటూ మాట్లాడుతుండగా.. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు మోహన్ రావు తో వాగివాదం దిగడంతో ఘర్షణ







వాతావరణం లో మోహన్ రావు పై దాడి ... జరుగుతు న్నఘర్షణను అడ్డుకోబోయిన బిఆర్ఎస్ మరో కార్యకర్త ని విచక్షణారహితంగా కొట్టడంతో తల పగిలి. ఇరువురు ఒక్కసారిగా అరవడంతో అక్కడే ఉన్న గ్రామస్తులు అందరూ వచ్చేసరికి దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు అక్కడి నుంచి పారిపోయారు. జిల్లా నాయకుడు పై దాడి జరిగిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు భారీగా బెండలపాడు చేరుకోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.. బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, అందరూ కలిసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పంచాయతీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. గ్రామంలో జరిగిన ఘర్షణ విషయం తెలుసుకున్న ఎస్సై శివరామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సముదాయించి నిరసన విరమింపజేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ కు చేరుకొని దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. దోషులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆళ్లపల్లి జనవరి 26 ప్రభాతవార్త

మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదటగా స్థానిక ఠాణాలో ఎస్సై రతీష్ స్థానిక సిబ్బంది గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోనూ ఎంపీడీవో శ్రీను తాశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శకుంతల జెండాను ఎగరవేశారు. మండలంలో వివిధ పాఠశాలలోను ప్రభుత్వ కార్యాలయాలలోను వివిధ పార్టీలు నాయకులు వారి వారి పార్టీల గద్దెల వద్ద గణతంత్ర దినోత్సవం లో భాగంగా జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు



# రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



కామేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కొయ్యడ తిరుమలి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌ను వీడి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.చల్ల గోపి, దండుగల శ్రీను, దండుగుల కర్ణ, కొమ్మిరి లక్ష్మణ్, కూరాకుల కోట బాబు, కూరాకుల చంద్రశేఖర్, కిన్నెర ఉప్పలి, కిన్నెర శ్రీను, కిన్నెర కృష్ణ, బొగ్గారపు రేణుక, పందుల కల, కిన్నెర భవాని, కొర్లపాటి మల్లయ్య, కిన్నెర మణెమ్మ, కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీపీ మాలోతు సరిరాం నాయక్, ఎం.బావ్‌సింగ్, దొడ్డ వేణు, వల్లభనేని అశోక్, నాగండ్ల వెంకటేశ్వరరావు, చామంతుల విశ్వనాథం, ధారావత్ రాంజీనాయక్, భట్టు నాను, గుగులోతు గోపి నాయక్, బోడ రామిజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చంద్రుగొం డ ప్రభాతవార్త



మండలంలోని ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అశోక్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై తోపాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేసినారు అదేవిధంగా మండలంలోని వివిధ పార్టీ నాయకులు ఆ పార్టీ దిమ్మల వద్ద జెండాలను ఎగరవేసినారు ప్రధాన సెంటర్లో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు గోవిందరెడ్డి జెండాను ఎగరవేసినారు ప్రక్కనే ఉన్న టిఆర్ఎస్ పార్టీ దిమ్మ వద్ద ఆ పార్టీ అధ్యక్షులు ధార వెంకటేశ్వరరావు (బాబు) జెండాని ఎగరవెయ్యగా అక్కడే ఉన్న టిడిపి దిమ్మ వద్ద ఆ పార్టీ అధ్యక్షులు వారాధి సత్యనారాయణ అనంతరం జూలూరుపాడు రోడ్డు అడ్డ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాని ఆవిష్కరించి అనంతరం ఆటో అడ్డల వద్ద సైతం జెండాని ఎగరవేసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలోని వివిధ పార్టీ నాయకులు తో పాటు ఆటో డ్రైవర్స్ అధికారులు పాల్గొన్నారు

## ఢిల్లీలో అవార్డును అందుకున్న రాందాస్ నాయక్

కామేపల్లి, జనవరి 26 ప్రభాత వార్త:

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆదివారం ఘనంగా నిర్వహించిన 76వ,గణతంత్ర దినోత్సవ వేడుకలలో పీఎం మత్స్య సంపద పథకం లబ్ది దారుడు, కామేపల్లి పెద్దచెరువు మత్స్య శాఖ సొసైటీ సభ్యుడు అజ్మీర రాందాస్ నాయక్ పాల్గొన్నారు.ఖమ్మం జిల్లా కామేపల్లికి చెందిన రాందాస్ నాయక్ అతని సతీమణి చిన్ని పరేడ్లో పాల్గొననున్నారు. ఢిల్లీ ఎర్రకోట వద్ద నిర్వహించిన వేడుకల్లో మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ కదిరి అహ్మద్ రాందాస్ నాయక్ కు అవార్డును అందజేశారు. కామేపల్లి మాజీ సర్పంచ్, మత్స్య సొసైటీ సభ్యుడైన రాందాస్ నాయక్ కు అవార్డు ప్రధానం చేయడం పట్ల మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, మత్స్య సొసైటీ సభ్యులు, రాజకీయ పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇల్లందు ఏరియా లోని గనులు మరియు విభాగాలలో జాతీయ జెండాను గనుల మరియు విభాగాల ఆధిపతులు ఆవిష్కరించారు. జియం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జియం కార్యాలయంలో జి.ఎం. విసం కృష్ణయ్య జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. తదుపరి 24 ఏరియా లోని రన్స్ గోల్స్ స్టేడియం నందు ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిఎం కృష్ణయ్య జనరల్ మేనేజర్ ఇల్లందు ఏరియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సెక్యూరిటి విభాగం, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్,ఎన్.సి.సి విద్యార్ధులు, ఇతర పాఠశాలల మరియు కళాశాల విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భముగా జి.యం. మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఉత్పత్తిరవాణాలో ఏరియా ముందంజలో ఉన్నదని మిగిలిన లక్షాలను



సాదించడంలో ప్రతిఒక్కరు భాగాసాములై కంపెని ఆర్థిక స్తితిని పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భముగా ఏరియా లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని కుటుంబ సమేతంగా సన్మానించారు. తదుపరి వివిధ గనులు మరియు విభాగాలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ హైస్కూల్ అధ్యాపకులు విద్యార్ధులతో పాటు ఇల్లందు పట్టణం లోని అన్ని స్కూల్స్ అధ్యాపకులు విద్యార్దులు వారి వారి పాఠశాలల తరపున మార్చ్ ఫాస్ట్, పిరమిడ్స్, మరియు దేశభక్తి జానపద నృత్యాలు సాంస్కృతీక కార్యక్రమాలు మరియు దేశనాయకులస్వాతంత్ర సమరయోదుల వేషధారణలు, తెలంగాణా సంస్కృతీ ప్రతిబింబించే వేషధారణలు ఆసాంతం జనవాహినిని విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం బి.వెంకటేశ్వర్లు, సేవా అద్యక్షురాలు వి.రమ, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కృష్ణమోహన్ రావు, గోవింద రావు, డిజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, అంజి రెడ్డి పర్సనల్ అధికారులు అజయ్, సాయి స్వరూప్ గుర్తింపు సంఘం గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఏరియా లోని గనులు మరియు అన్ని విభాగాల ఉన్నతాధికారులు కార్మికులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**



ఇల్లందులోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలో పాఠ్యాంశాలతో పాటు దేశభక్తిని పెంపొందించే విధంగా పలు అంశాలను బోధించాలని తెలిపారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులకు తెలియపరచాలని సూచించారు. రాజ్యాంగం రూపొందించిన విధానం, అందులోని పలు కీలకమైన అంశాలను విద్యార్థులకు అవగతం అయ్యేవిధంగా ప్రయత్నించాలని మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో దేశభక్తి గేయాలకు విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, తీసుకునే ఆహారం, తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులు నటించిన నాటిక అందులోని దృశ్యాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిఠాయిలను పంపిణీ చేశారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి... చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి

**టేకులపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ గ్యారెంటీగా ఏడో గ్యారెంటీని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీ ల అమలులో విఫలం అయిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను టేకులపల్లి లో ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల అమలు చేయడంలోవిఫలం అయిందని అంతేకాకుండా ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చి నేడు నిర్బంధాన్ని తెలంగాణలో పెంచుతుందని అన్నారు . నాటి కెసిఆర్ పాలనను నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతు భరోసా. రుణమాఫీ. మహిళలకు 2500 రూపాయలు జమ. వికలాంగులకు. వితంతువులకు 4000 రూపాయల పింఛను ఇంకా తదితర గ్యారెంటీ ల అమలులో అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు. ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కమిటీ కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి భూక్య హర్జా ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ కోటిలింగం. ఏఐకేఎంఎస్ నాయకులు ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, భూక్య నర్సింగ్ సమ్మయ్య, పొట్టయ్య, చింతా లాలమ్మ, బానోతు వెంకట్రాం, బాలు, బిక్యా పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జాతీయ జెండా ఆవిష్కరణ

**టేకులపల్లి , ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఆవిష్కరించి ప్రజలు అందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోడు ఎక్స్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను, ఆటో యూనియన్లు ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్, నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.